ASTROLOGY :
Why go [illegible] Calcutta to back again at [illegible] Have your problems about Health Marriage Service bright and dark days for business etc. etc. solved through him One year reading detailed Rs 7 [illegible] to 5 questions Rs 3
Send date and time of birth or time of writing the letter.
Prof. D. BIR, Palmist and Astrologer,
3, Mangoe Lane, Calcutta

ఆంధ్రపత్రిక

317096

అమృతాంజన్ లిమిటెడ్
స్థాపితము [illegible]
లంగరు మార్కు
మహానగర
వన్నెపాడి. అమ్మబడుదరును

The Andhra Patrika, Madras. { Regd No. M 1118 Vol 35 No. 67 TUESDAY 8th JUNE 1948 వెల ఒక అణా { Founder: K Nageswara Rao

ఇండియా హైదరాబాద్ ప్రతిష్టంభనపై ఢిల్లీలో "తుది సంప్రతింపులు"

ఉదకమండలం సభకువచ్చిన వివిధదేశాల ప్రతినిధులకు సేవ చేస్తున్న స్వచ్ఛంద సేవికలు.

ఆసియా దూరప్రాచ్య ఆర్థిక మహాసభకు హాజరవుతున్న భారత ప్రతినిధివర్గసభ్యులు రెండవరోజు సమావేశానంతరం సభాభవనం యందు ఫొటోగ్రాఫ్ కి జరుపుకుంటున్నారు

సప్రూ, మౌంట్‌బాటెన్, వి. పి. మీనన్ గ్లాతో లాయిక్ ఆలీ సమాలోచన

తమ ఎదురుప్రతిపాదనలు భారతప్రభుత్వానికి అంగీకారం కాకుంటే జవహర్ వాక్యనిర్ధారణకు సమ్మతిస్తామని పైజాం హామీ

న్యూఢిల్లీ, జూన్ 6: అధినివేశ ప్రభుత్వముతో "తుది సంప్రతింపులు" జరుపు నిమిత్తం, హైద్రాబాదు రాయబారవర్గము సంస్థాన ప్రధానామాత్యుడైన మీర్ లాయిక్ ఆలీగారి నాయకత్వమున నేటి సాయంత్రం న్యూఢిల్లీకి విమానముమీద వచ్చెను.

ఇప్పుడు జరుగబోతున్న సంప్రతింపులు అంతిమ సంప్రతింపులనీ, హైదరాబాదు వ్యవహారం ఈతడవ అటో ఇటో తేలిపోక తప్పదనీ కొందరు నమ్మకముగా చెప్పుచున్నప్పటికీ అభిజ్ఞులైన రాజకీయ పరిశీలకులు మాత్రము ఈ సంభాషణలను వర్ణించు సందర్భములో 'అంతిమ' 'తుది' ఇత్యాది విశేషణములను ప్రయోగించుటకు ఇంకనూ సంశయించుచున్నారు. అయితే ఈతూరి జరుగనున్న సంప్రతింపులు ఇండియా హైద్రాబాదుల అన్యోన్యసంబంధములలో చాలా ప్రధానమైన అధ్యాయము కాగలదని మాత్రము సర్వసామాన్యముగా అంగీకరించుచున్నారు.

ప్రధాని నెహ్రూతో లాయిక్ ఆలీ చర్చ

న్యూఢిల్లీకి వచ్చిన ఒక గంటలోగానే లాయిక్‌ఆలీని సంస్థానభాషా కార్యదర్శి వి. పి. మీనన్ కలుసుకొని సంభాషణలు జరిపెను. మీనన్‌గారు అక్కడనుండి ఎకాయెకిన ప్రభుత్వ భవనమునకువెళ్లి లార్డు మౌంట్‌బాటెన్‌తో కూడ సమావేశమయ్యెను. ఇది జరిగిన కొన్ని గంటలకు (అనగా రాత్రి పదినరవువాత) హైద్రాబాదు ప్రధానమంత్రి అధినివేశప్రధాని పండిత జవహర్లాల్ నెహ్రూతో సమావేశము జరిపెను. హైద్రాబాదు రాయబారవర్గమునకు ఈతూరి ఇండియా ప్రభుత్వముతో ఒడంబడిక చేసుకొనుటకు పలయు అధికారము ఇవ్వబడెనని తెలియుచున్నది. హైద్రాబాదు ప్రతినిధులకు ఇదివరకు జరిగిన రాయబారములో ఒడంబడిక చేసుకొను అధికారము ఇవ్వబడలేదనీ. గతంలో రాయబారములు నానుసుగా సాగుటకు ఇదే కారణమైనదని చెప్పుచున్నారు. తత్సారి సంప్రతింపులు జరుపదలచుకుంటే రాయబారవర్గమునకు సంపూర్ణాధికారము లిచ్చి మరీ పంపవలసి ఉండునని అధినివేశ ప్రభుత్వము నైజాంకు ముందుగానే విస్పష్టపరచినది.

హైద్రాబాదుకు భారత ప్రభుత్వం చేసిన నూతన ప్రతిపాదనలలో అంతరంగిక వ్యవహారములకే తొలి ప్రాధాన్యత ఇవ్వబడినదని తెలియుచున్నది - సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పవలెను; పరిపాలనా వ్యయమును ప్రజాస్వామ్య సూత్రబద్ధముగా పునర్నిర్మించవలెను. విదేశీయవ్యవహారములు, రక్షణ, రాకపోకల విషయంలో ఇండియాకు సంస్థానమునకూ మధ్య ఏరకమైన అనుబంధం ఏర్పడవలెను అన్న విషయం ఇప్పుడు మరుగున పడిపోయినది; సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పి, జనాభాలోని అత్యధిక సంఖ్యాకులకు వారి సహజసిద్ధమైన హక్కుభుక్తులను ప్రాప్తింపజేయుటయే ఇప్పుడు సర్వప్రధానమైన సమస్యగా పరిణమించినది. అయితే హైదరాబాద్ సంస్థానముయొక్క స్థితిగతులలో కొంతప్రత్యేకత వైలక్షణ్యము ఉన్నదనీ, సంస్థానములో చిరకాలమునుండి పాలక జాతిగా ఉన్న అల్పసంఖ్యాక వర్గమునకు ఒక నిర్దిష్టకాల పరిమితివరకు కొంత అధిక ప్రాతినిధ్యము ఇవ్వవచ్చుననీ, న్యూఢిల్లీలో కూడా అంగీకరించుచున్నారు; కాగా సంస్థానములోని రెండు వర్గములను సమైక్యపరచుటకు పంటనే సంయుక్త నియోజక

(2-వ పేజీ చూడుడు)

అణుశక్తి పరిశోధన: బ్రహ్మాండమైన యంత్రము

న్యూయార్క్, జూన్ 6: అణుశక్తి పరిశోధనలకు గాను ఒక కోటి 20 లక్షల వోల్టుల విద్యుచ్ఛక్తి తయారు చేయు యంత్రమును, 20 లక్షల డాలర్లు ఖర్చుపెట్టి నిర్మింప అమెరికన్ అటామిక్ ఎనర్జీ కమిషనువారు నిశ్చయించిరి. ఈ యంత్రము ఎలెక్ట్రో స్టాటిక్ ఆక్సిలరేటర్ అని ప్రసిద్ధిగాంచినది. ఇప్పుడున్న యిట్టి యంత్రము లన్నిటికంటె యిది పెద్దదిగా నుండునని ఎక్కువ శక్తివంతమైనదిగా నుండుననిన్నీ తలపబడుచున్నది.

ఇండోనీసియాతో డచ్చివారాంబారాలు

ఆర్థిక విషయాలపై చాలావరకు ఏకీభావం

ఆంస్టర్డామ్, జూన్ 6: 'డచ్‌వారును, ఇండోనీసియన్లును యిప్పుడు రాజకీయ సంబంధమైనరాయబారములలో తగుల్కొనియున్నారు. ఐనప్పటికి, ఆర్థిక విషయములలో ఉభయదేశములు సహకరించు విషయమై ఉభయదేశముల రాయబారవర్గములకు చాలావరకు ఒడంబడిక కుదిరినది.' అని నెదర్లాండ్సు ఆర్థికశాఖమంత్రి ప్రొ॥ పీటర్ లీటింక్ నేడిచ్చట ప్రకటించెను. ముందేర్పరుప దలచుచున్న నెదర్లాండ్సు ఇండోనీసియన్ యూనియనులో సభ్యులుగానుండు నెదర్లాండ్సు, ఇండోనీసియన్ రిపబ్లికు, రిపబ్లికులో చేరియుండని యితర ప్రాంతముల ఆమోదమునకుగాను నివేదించుటకై తాను ను లెఫ్టినెంటుగవర్నరు జనరలు రూపర్టస్ వాన్‌మూక్ గారును ఒక ఒడంబడికను తయారుచేసిరని ఆయన వెల్లడించెను.

'రిపబ్లికన్ రాజధాని జోగ్జకర్తాలో 15 రోజులుండి గతరాత్రి విమానములో ప్రొ॥ లీటింక్ యిచ్చటికివచ్చెను. రాజకీయ పరిస్థితి విషయమై వ్యాఖ్యానింప ఆయన నిరాకరించెను. ప్రస్తుతము ఉభయదేశముల మధ్యనున్న ఆర్థికసంబంధములుగూడ చర్చింపబడెనని క్రమపరుపబడెనని ఆయన చెప్పెను. నెదర్లాండ్సు ఆర్థికపరిస్థితి, ఇండోనీసియన్ల సాంఘిక, రాజకీయవాంఛలు ఇండోనీసియాలో డచ్చివారి, విదేశీయుల హక్కులు పరిగణింపబడెనని ఆయన చెప్పెను. దేశసంపత్తి అభివృద్ధి చేయుటకు కావలసిన పెట్టుబడిధనము, జైనందినఖర్చుల విషయము, డచ్చి ప్రభుత్వమువారు, హాలెండునందలి ప్రయివేటు వ్యక్తులు ఇండోనీసియాకు యివ్వదగిన అప్పులకు సంబంధించిన బడ్జెటు సమస్యలు చర్చింపబడెనని ఆయన చెప్పెను.

రాబోవు జనవరి 1 తేదీన నెదర్లాండ్సు-ఇండోనీసియన్ యూనియను యేర్పడవలసియున్నది. వ్యవధి యింకా 6 మాసములు మాత్రమే యున్నను ఉభయుల సమ్మతి యేర్పడినట్టియు, ఇప్పుడు క్షుణ్ణముగా చర్చింపబడుచున్నట్టియు రాజకీయ విభేదములు యింకను పరిష్కారము కాలేదు.

హైదరాబాద్ స్వాతంత్ర్యాన్ని భారతదేశం సహించదు

యూనియన్‌లో చేరుటవినా నైజాంకు గత్యంతరం లేదని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 6: "హైదరాబాద్ సర్వస్వతంత్రరాజ్యముగా నుండుటగాని, సంస్థానప్రజలు శాశ్వతముగా బానిసత్వమున పడి క్రుంగుటగాని, భారతదేశ మెన్నటికీ సహించదు. మనదేశమధ్యమున హైదరాబాదు సర్వస్వతంత్రరాజ్యముగా నుండుట మనభద్రతారక్షణకే ప్రమాదకరము. నైసర్గికముగా సంస్థానములయొక్కవుని కిని బట్టిచూచేయెడల, భారతయూనియన్‌లో తప్ప మరేదేశములోను నిజాం చేరలేడు; చేరకూడదు. ఆర్థికముగా గూడ హైదరాబాదు మనపై ఆధారపడియున్నది." అని ప్రధాని పండిట్ జవహరిలాల్ నెహ్రూ యీ సాయంత్ర మిక్కడ బహిరంగసభలో ఉపన్యసించుచూ హైదరాబాదు సమస్యను ప్రస్తావించి అనెను.

"మన సైన్యమును బాగా పెంచి బలపర్చితిమి. అయినప్పటికి, హైదరాబాద్ సమస్యను శాంతియుతముగా సమరసపద్ధతిన పరిష్కరించుటకే ప్రయత్నించుచుంటిమి" అని ప్రధాని జెల్లడించెను.

"భారత దేశమునకు స్వాతంత్ర్యమివ్వక తప్పదని కొలది సంవత్సరములకు పూర్వము బ్రిటిష్‌వారు గ్రహించి దేశములో నున్న అభివృద్ధి నిరోధక శక్తులన్నిటి నిరెచ్చగొట్టుటకు ప్రయత్నించిరి. స్వదేశ సంస్థానముల సమస్యను క్లిష్టతి క్లిష్టముగా తయారుచేయుటలో గూడా వారు కృత కృత్యులైరి. బ్రిటిష్‌వారు యిన్ని కుతంత్రముల పన్ని నప్పటికి, యెన్నో అవరోధముల నెదుర్కొనలసి వచ్చినప్పటికి, ముఖ్యముగా సంస్థానముల విషయములో భారతదేశము బ్రహ్మాండమైన విజయము సాధించగల్గెను. పోగా రెండు పెద్దసంస్థానముల సమస్య యింకనూ అపరిష్కృతముగానే మిగిలి ఉన్నది. "హైదరాబాద్ సంస్థానములోకి, భారత ప్రభుత్వము తన సైన్యముల పంపి సత్వర పరిష్కారమును యేల సాధింపలేదు. అని ప్రజలు ప్రశ్నించుచున్నారు. హైదరాబాద్ సమస్యకు శాశ్వతి పరిష్కారము సాధ్యముకావలెనన్న, అందుకు శాంతియుతిమార్గానుసరణమే సముచితమను సంగతిని వారు విస్మరించినట్లున్నది. బలము నెప్పుడు ప్రయోగించినా, దాని నెవ్వెంటనే అనేకసమస్య లుత్పన్నమగును.

ఒక్క హైదరాబాద్ లోతప్ప భారత దేశమంతటా రాష్ట్రములలోనూ, సంస్థానములలోనూ, ప్రజలు బాధ్యతా యుత ప్రభుత్వమును కల్గియున్నారు. హైదరా

(3-వ పేజీ చూడుడు)

బ్రిటనులో మరణ దండన రద్దు సమస్య

బిల్లులో కొద్ది మార్పులు: ప్రభుత్వ సూచన

లండన్, జూన్ 6: బ్రిటన్‌లో ఉరిశిక్షను రద్దు చేయవలెనని, ప్రభుత్వమున కిష్టము లేకపోయినా, కామన్సు సభలో అతి స్వల్ప మెజారిటితో నిర్ణయించబడినప్పటికి, కన్సర్వేటివ్ పార్టీ (ప్రతిపక్షము) వారు రద్దుకు పూర్తిగా వ్యతిరేకించుచుండుటచేత బిల్లులో కొద్ది మార్పులు చేయవలసినదిగా ప్రభుత్వము సూచింపవచ్చునని గార్డియన్ విశేషజ్ఞుడు ఫ్రేజర్ నైటన్ వ్రాయుచున్నాడు.

మంత్రివర్గములో ఈ విషయమై భేదాభిప్రాయము లున్నవి. ఉరిశిక్ష రద్దు చేయవలెనను వారిలో సర్ జాషుపర్డ్ క్రిప్స్ ఉన్నాడు. యుద్ధానంతరము పెచ్చు పెరిగిన అవినీతి, అరాచకముల సమయములో ఉరిని రద్దుచేయుట మంచిదికాదని మంత్రి వర్గములో పెక్కుమంది అభిప్రాయము.

"స్టెర్లింగునిల్వలను తగ్గించం"

లండన్ సన్మానంలో షణ్ముగంచెట్టి ప్రకటన

లండన్, జూన్ 6: "ఇంగ్లండు దివాలా ఎత్తనంతవరకూ, ఇండియా తనకు రావలసిన స్టెర్లింగ్ బాకీలను తగ్గించటమంటూ వుండదు" అని ఇండియా ఆర్థికమంత్రి షణ్ముఖంచెట్టి, తన గౌరవార్థమై లండన్ భారతీయమిత్రులు ఇచ్చిన విందులో ఉపన్యసిస్తూ ప్రకటించాడు. ఈయన, పాకిస్థాన్ ఆర్థిక మంత్రి గులాం మహమ్మద్, బ్రిటిషు ఖజానామంత్రి స్టాఫర్డు క్రిప్స్, ఈ బాకీల పరిష్కారం విషయమై రేపు చర్చిస్తారు. ఇండియా రిజర్వు బ్యాంకు గవర్నరు సర్ చింతామణి దేశముఖ్, రిజర్వుబ్యాంకు డైరెక్టరు సర్ పురుషోత్తందాస్ ఠాకుర్దాస్‌గార్లు సంప్రదింపులలో షణ్ముఖంచెట్టికి సహాయపడతారు.

స్టెర్లింగు బాకీలను తగ్గించటం ఎంతకు సాధ్యపడునో షణ్ముఖంచెట్టి ఈ కింది విధంగా వివరించాడు:

"ఈ స్టెర్లింగు బాకీలు యుద్ధసమయంలో బ్రిటనుమాదర్గల పడేసి పిండి తీసుకుని పోయిన సరుకులకు ఇవ్వవలసిన మొత్తాలు. బ్రిటన్ ఇండియాను అప్పుడు పరిపాలిస్తున్నది కనుక, ఆ అప్పులన్నిటిని ఉపయోగించుకుని ఎవ్వరు చేయుటానికి సాహసించని పనిని చేసినది. తనకూ, తన మిత్రరాజ్యాలకూ కావలసిన జనుము, దూది, కలప మొదలైనవాటిని బ్రిటన్ యథేచ్ఛగా తీసుకున్నది. ఇతరదేశాల దగ్గర కొన్నప్పటికంటె, తమదేశంలో యుద్ధబుణాలను సేకరించి ఇండియాకు చెల్లించటానికి బదులుగా, ఇండియా వర్తకులకు ప్రజలకు ఇవ్వవలసినదానిని ఇండియా రిజర్వు బ్యాంకునే ఇమ్మని కోరినది. ఈ మొత్తాలకు సరిపడిన ప్రామిసరీనోట్లను ఇంగ్లండు బ్యాంకులో డిపాజిట్ చేసి, ఆ మొత్తాలకు సరిపడిన నోట్లను అచ్చుకొట్టమని ఇండియా రిజర్వుబ్యాంకును బ్రిటను కోరినది. (దీని వలన ఇండియా రిజర్వుబ్యాంకు చేతిలో డబ్బులేకుండానే నోట్లు అచ్చుకొట్టటం, అందుమూలంగా ఇండియా, పాకిస్థాన్లలో డబ్బు విలువపడిపోయి విపరీతమైన ద్రవ్యోల్బణం జరిగినది.) అందువలన ఇంగ్లండు బ్యాంకు సాధారణ [illegible] హోల్డర్లతో కూడిన ఇండియా రిజర్వు బ్యాంకుకు డబ్బు ఇవ్వవలసివున్నది. అందుచేత ఇంగ్లండు బ్యాంకు దివాలా ఎత్తనంతవరకూ మా బాకీలను తగ్గించుమంటూ ఉంటాము.

మాకు స్టెర్లింగ్ (పౌండ్లు) లు ఇష్టమిరువయోగం. వాటికి బదులుగా అమెరికా డాలర్లనో, స్విట్జర్లండ్ ఫ్రాంకులనో, లేక యంత్రసామగ్రులనో బ్రిటను ఇవ్వవలెను. వచ్చే 2, 3 సంవత్సరాలలో మాకు బ్రిటన్ ఏమి ఇవ్వదలుచుకున్నదో తెల్పుకు నేందుకు ఇప్పుడే చర్చలు జరగబోతున్నవి. బ్రిటన్ చాలా చిక్కులలో ఉన్నదని బ్రిటిషువారు అంటారు. కాని మా పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నది. మా ప్రజలకు కడుపునిండా తిండికూడా లేదు. పరిస్థితులు ఇంకా విషమించకుండా చూడటానికే బాకీలను తగ్గించమని అడుగుతున్నాము."

ఈ టి సభలో ఇండోనీసియా ప్రాతినిధ్య సమస్య

బుధవారము నాటి చర్చలో నిర్ణయం?

ఉదకమండలము, జూన్ 7: ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘములో ఇండోనీసియా ప్రాతినిధ్యము పై డచ్చివారు చేసిన నిర్ణయమును రిపబ్లికన్‌లు తిరస్కరించిరని వార్త వచ్చుటతో ఈ వారాంతములో ఇక్కడ ప్రబలిన సంక్షోభము తొలగింపబడినది.

రేపు బుధవారమునాటి సమావేశములో ఈతడవున్న తిరిగి చర్చకు వచ్చినప్పుడు ఇండోనీసియన్ రిపబ్లిక్ సభ్యత్వము విషయమై తక్షణ నిర్ణయము చేయుటో లేక వచ్చే ఏటికి వాయిదా వేయుటో జరుగును. శనివారపు చర్చలలో బర్మా, ఇండియా, పాకిస్థాన్, రష్యాలు తక్షణ నిర్ణయము చేయవలెననీ, ఫ్రాన్సు, హాలండు, ఫిలిప్పయిన్సు, ఇంగ్లండు, అమెరికాలు వాయిదా వేయవలెననీ వాదించెను. చైనా తటస్థముగా ఉండిపోయినది. కనుక ఈ పరిస్థితులలో తక్షణ నిర్ణయము జరుగునో లేకో ముందు చెప్పుట కష్టము.

పాకిస్థానులో గురుద్వారాల స్థితి

అమృతసరము, జూన్ 5: పాకిస్థానులోని గురుద్వారాల స్థితి విషయమై శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ కార్యదర్శివారు జూన్ 10 తేదీన అమృతసరములో విచారించెదరు. ఈ సంఘటనలలో పాల్గొనవలసినదిగా మాస్టర్ తారాసింగుగారికి నూతనముగా శిరోమణి గురుద్వారాప్రబంధక్ కమిటీ అధ్యక్షుడుగా నెన్నుకొనబడిన జాదేదార్ ఉదాం సింగ్ నాగోక్ ఆహ్వానము పంపెనని తెలియుచున్నది. అ. ప్రె.

సంపూర్ణంగా క్రొత్త మేనేజిమెంటు
అంబాల్ కేఫ్
ఆదర్శప్రాయమైన హిందూ రెస్టారెంటు
184, అన్నా పిళ్లై వీధి, జార్జిటవును.
ఆనందమయ వాతావరణంలో స్నేహపూర్వకతతను పరిచర్యతో గూడిన సౌఖ్యము. అంతటా మంచినీళ్లు. ఎల్లప్పుడు వేడి, తాజా సుగంధమగలిగిన మంచి సంపూర్ణ వంటకములే యిచ్చబడును. ఉత్తమమైన కాఫీ, ఆరోగ్యకరమైన ఫలాహారము.
జె. ఎస్. గుప్తా,
ప్రొప్రయిటరు.
ఆదివారములు వారపు శలవులు

సబ్ ఏజంటు కావలెను
సింగర్ 15 KSV పాడ్ 31 తరగతుల ఇంప్రూవుడు మోడలును పోలిన ఉషా కుట్టు యంత్రములకు గుంటూరు, మచిలీపట్టణము, రాజమహేంద్రవరము, ఏలూరు, కాకినాడ, విశాఖపట్టణము, విజయనగరము, శ్రీకాకుళము, విజయవాడ, కడప, బళ్లారి, అనంతపురము, కర్నూలులలో రిజిస్ట్రేషన్ ఏజెంట్లు కావలెను. వ్యాపారమును గ్యారంటీచేయగలవారు వెంటనే వ్రాయుడు.
Mr. Pyarelal Malhotra,
No. 1, Molony Road, T'nagar, Madras 17.

గంటల పంచాంగం

నర్వధారి సం॥ జ్యేష్ఠ శు॥ ప్రథమ 1948 సం॥ జూన్ 8 మంగళవారం

మం॥ ప్రథమ ప 4-6 మృ ప 4 33 వర్జ్యం రా 12 20 ల 1-49 కు.

శు॥ ద్వితీయ జూన్ 9 బుధవారం బు॥ ద్వితీయ ప 1-31 అర్ధ్రా ప2 46 వర్జ్యం రా 1-46 ల 3-14 కు.

ఆంధ్రపత్రిక

నర్వధారి సం॥ జ్యేష్ఠ శు॥ ప్రథమ మంగళవారం

నైజాం ఎదురు ప్రతిపాదనలు

హైదరాబాదు సంస్థానమున బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించుటయు, నూతన రాజ్యాంగ విధానమును తయారుచేయుటకు ప్రజాప్రతినిధులను నెలకొల్పుటయు, సంస్థాన ఆంతరంగిక వ్యవహారము, కనుక ఆ విషయములలో జోక్యము కల్గించుకొను అధికారము భారతప్రభుత్వమునకు లేదని మజ్లిస్ సంఘము వారి గాక, నైజాం పాలకవర్గమునకు చెందిన వారు కూడ ప్రకటించుచుండిరి. కాని భారతప్రభుత్వము ఇటీవల జరుపుచున్న ఒడంబడిక రాయబారములలో భారత హైదరాబాదు భవిష్యత్సంబంధములు అప్రధానమైనవని, సంస్థానమున తక్షణము బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించుటన్నదే ప్రధానమైనదని ప్రకటింపబడెను. హైదరాబాదు ప్రభుత్వము భారత ప్రభుత్వముతో ఒడంబడిక చేసుకొన అపేక్షించినపుడు, లట్టి ఒడంబడిక నేపరతులపై తానంగీకరింపగలదో స్పష్టముచేయు స్వాతంత్ర్యమేగాక అధికారము కూడ భారతప్రభుత్వమునకు గలదు. కాశ్మీరు సంస్థానాధీశ్వరుడు భారతసమితిలో చేరుచు ప్రతిపాదనలు చేసిన సమయమున, సంస్థానమునందు తొలుదొల్త బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పినగాని కాశ్మీరు చేరికను తాము గుర్తింపజాలమని, చేరికను తాము సమ్మతింపజాలమని భారతప్రభుత్వము గవర్నరు జనరల్ ద్వారా స్పష్టముచేసెను. అట్టి విధానమును సమర్థించుకొనుచు, కాశ్మీరు నందలి నిరంకుశ ప్రభుత్వమును ఇతరుల దురాక్రమణనుండి సంరక్షించుటకు తమ సేనలను ఉపయోగింపజాలమని భారత ప్రభుత్వాధికారులు వెల్లడించిరి. హైదరాబాదు ఇందుకు భిన్నము గాదు. ఉభయ సంస్థానములును రక్షణ, రవాణా, వైదేశిక వ్యవహారములందు తమ అధికారమును భారత ప్రభుత్వమునకు దఖలుపరచుట జరిగినది. అనంతరముకూడ హైదరాబాదు పరిస్థితులు ఒక విధముగ నున్నవి. కాశ్మీరులో నియంతృత్వ ప్రభుత్వమును నిర్మించుటకు తన పటాలములను పంపజాలని భారత ప్రభుత్వము, హైదరాబాదులో తన నిరంకుశాధికారమును నిలుపుకొనుటకు నైజాం నవాబుగారికి ఆయుధ సామగ్రిని, తదితర వస్తువులను పంపజాలదు. కనుక సంస్థానమునందు సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ మేర్పడవలెనా భారత ప్రభుత్వ మితరగడ్డలు వహించినది.

తమ సంస్థాన స్థాయి కాశ్మీర్ స్థాయికి భిన్నముగ నున్నదని నైజాం భావింపవచ్చును. కాని స్పెయిన్‌లో ఫ్రాంకోఫాసిస్టు ప్రభుత్వము అధికారమునందున్న కారణముననే అనేక దేశములు స్పెయినును గుర్తింప నిరాకరించుటే గాక, అంతర్జాతీయ సమావేశములందు స్పెయిన్‌కు స్థానము ఉండరాదని ప్రతిఘటించిరి. స్పెయిన్‌తో ఐక్యరాజ్యసమితి దేశములన్నియు తమ సంబంధముల తెగతెంపులు చేసుకొనవలెనను సూచనలుకూడ చేయబడెను. తిరిగి ఇపుడు అమెరికా మార్షల్ పథక సహాయమును వర్తింపచేయుటలో కూడ అమరాదేశముల ప్రభుత్వములబట్టి అంత్యనిర్ణయములు చేయుచుండెను.

ఇట్టి పరిస్థితులలో హైదరాబాదు రాజ్యాంగ విధానమును గురించిగాని, ప్రభుత్వనిర్మాణమును గురించి గాని భారతప్రభుత్వము ప్రమేయము కల్గించుకొనరాదు అనువాదన అతి పేలవముగ కన్పింపక తప్పదు. ఆ విషయమును హైదరాబాదు ప్రభుత్వము బహిరంగముగ గుర్తింపక పోయినను, గ్రహించినట్లు భారత ప్రభుత్వమునకు చేసిన ఎదురుప్రతిపాదనలు స్పష్టముచేయుచున్నవి. అయినను ఈప్రతిపాదనలు భారత ప్రభుత్వమును ఎంతమాత్రం తృప్తిపరచలేవు. ప్రభుత్వమునందును, శాసనసభ యందును, రాజ్యాంగ పరిషత్తునందును సమ ప్రాతినిధ్య సూత్రమును అంగీకరించుటకు తాము సిద్ధముగ నున్నామని ఇప్పుడు హైదరాబాద్ ప్రభుత్వము ప్రకటించుటయందు విశేష మేమియులేదు. దాదాపు రెండు సంవత్సరములక్రితమే సంస్థాన రాజ్యాంగ సంస్కరణల గురించి నైజాం చేసిన ప్రకటనయందుఇదే అంగీకరింపబడి యుండెను. సంస్థాన కాంగ్రెస్, ఇతర అభ్యుదయ రాజకీయ పక్షములు వాటిని తిరస్కరించి యుండెను. ఈ సూత్రమునందు న్యాయముగాని, ధర్మముగాని లేదు. భారత దేశమున ముస్లిములు నాల్గవవంతుగ నున్న ముస్లిములకే సవర్ణహిందువులతో ప్రాతినిధ్య మిచ్చుటను కాంగ్రెస్ ప్రతిఘటించి యుండెను. అట్టి పరిస్థితులలో నూటికి 15 మందికి తక్కువగ ఉన్న ముస్లింలకు, నూటికి 80 మంది ఉన్న హిందువులతో సమ ప్రాతినిధ్య మిచ్చుటను కాంగ్రెస్ ఎన్నటికినంగీకరింపదు. వాస్తవముగ భారత ప్రభుత్వము కొంతకాలము వరకు 6:4 నిష్పత్తిని అంగీకరించి యుండిన అదే చాలా విశేషము. సంస్థాన కాంగ్రెస్ బలముగనుండి, ప్రజా ప్రాతికూల్యము సవ్యముగ సంఘటితమై యున్న, ఇతర సంస్థానములలో వలెనే హైదరాబాదు సంస్థానమునందును ఇప్పటి కెన్నడో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ మేర్పడి యుండెడిది. లేకున్న భారత ప్రభుత్వము జోక్యము కలిగించుకొనుటకు తగిన పరిస్థితి లైనను ఏర్పడి యుండెడిది. అట్లు గాక నేడు సంస్థాన కాంగ్రెస్ భారమునంతను భారతప్రభుత్వముపై ఉంచినందున భారత ప్రభుత్వ మిట్టి సాధుపద్ధతులను, అసాధారణ సమాధానమును అనుసరింపవలసి వచ్చెను.

రక్షణ, రవాణా, వైజ్ఞానిక వ్యవహారములందు అధికారమును భారత సమితిపరము చేయుచు, అందుకు సంబంధించి భారతశాసన సభలు చేయు శాసనములు తమ్ము బంధింపజాలవని, వాటిని అంగీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని తమ శాసనసభకు అధికారము ఉండవలెనని హైదరాబాదు ప్రభుత్వము వాదించుచున్నది. ఈ రెండును పరస్పర విరుద్ధములు. ఖజానాపై అధికారమి చ్చి ఖజానాతాళంచెవులు సూత్రము తమ అధీనమునందుంచుకొనిన 1920 మాంటెగ్యూ-చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలను పోలియున్నది ఈ ప్రతిపాదనము. ఇట్టి ప్రతిపాదనలను భారతప్రభుత్వము అంగీకరింపదని కూడ నైజాం ప్రభుత్వ మీసరికి గ్రహించియుండవలసినది.

ఇంక తన ప్రతిపాదనలు భారత ప్రభుత్వమునకు సమ్మతము గాకున్న తాము జనవాక్యనిర్ధారణ సూచనను అంగీకరింతుమని హైదరాబాదు ప్రభుత్వము ప్రకటించుట సంస్థాన సంకల్పోద్దేశములు గురించి అనేక అనుమానములకు అవకాశమిచ్చుచున్నది. ఇప్పటికే సంస్థాన పోలీసు, సైనికదళములు రజాకార్లతో చేరి ముస్లిమేతరులపై జరుపు చున్న అఘాయిత్యముల కారణముగ లక్షలాది ప్రజలు సంస్థానమువదలి వెళ్లిపోయిరి. ఇతర ప్రాంతముల నుండి ముస్లింలు అంతకు పెక్కువగ సంస్థానమున చేరిరి. ఈ విధముగ మరికొంత కాలము చేసిన ముస్లింలు 60, ముస్లిమేతరులు 40 వంతులు కాగలరని నైజాం ఆశ అయిఉండవచ్చును. కాని మీమ అసలు ప్రధాన విషయమును విస్మరించినట్లు కన్పించును. జనవాక్య నిర్ధారణ అన్నది సంస్థాన భవిష్యత్తు విషయమై జరుగవలెను. అతః పూర్వము సంస్థానమున సంపూర్ణ బాధ్యతాయుతప్రభుత్వ మేర్పడుటయు, నిష్పాక్షికమైన, న్యాయమైన జనవాక్య నిర్ధారణ జరుగుటకు అనుకూలమైన పరిస్థితులు కల్పింపబడుటయు అవసరము. ఈ రెండు జరిగిన, ప్రస్తుతము ఉభయపక్షములకు వివాదగ్రస్తమై యున్నట్టి అన్నివిషయములు పరిష్కారమై పోగలవు. కాని జనవాక్య నిర్ధారణ నెపమున యథాతథపు ఒడంబడిక గడువును హెచ్చించుట సంప్రదాయము ఏ పరిస్థితులలోనూ సాంఘికనీయముగాదు. భారతప్రభుత్వమిందుకు సమ్మతింపదనియే విశ్వసించుచున్నాము.

ఇండో చైనాలో ఫ్రెంచి తంత్రం

బావ్‌దాయ్‌లో సహకరించ హోచిమిన్ నిరాకరణ

పారిస్, జూన్ 6: ఫ్రెంచివారు స్థాపించిన కీబ్‌నాడు నూతన ప్రభుత్వ ప్రధాని జనరల్ స్టానెన్‌వాన్ జువాన్ ఈ వేళ ఇక్కడ మాట్లాడుతూ, రాజ్యాధ్యక్షుడు బావ్‌దాయ్ (కీబ్‌నాడు ప్రతిఘటనోద్యమంలోని కమ్యూనిస్టులను (డా॥ హోచిమిన్ పక్షం) సహకరించమని కోరగా, వారు ఫ్రెంచివారిపట్ల ఉదాసీన భావాన్ని ప్రకటించారని అన్నారు.

నూతన ప్రధాని బావ్‌దాయ్ వామపక్షమూ కమ్యూనిస్టు గోష్ఠిలూ లేకుండా కీబ్‌నాడు అనేకమంది జాతీయవాదులు బలపడటానికి వీలుగా అలవాటే కారణం కాని ప్రత్యేకాభిమానం కాదని అన్నాడు. పిన్దహా ఫ్రెంచి క్రూయిజర్ డ్యూప్లెక్స్ యిటీవల వుంటి ఈ ప్రకటన చేశారు.

కమ్యూనిస్టులు కాని వారంతా కీబ్‌నాడు ఫుల్మిత్రులుగా సహకరించవలసినవారని జనరల్ జువాన్ ప్రకటన చేశారు. ఈ కొత్త ప్రభుత్వంలో అంతరంగిక మంత్రిగా నున్నానే నిమిమించబడిన గుయెన్ హువాన్ శాస్త్రి, ఆరోగ్యం సరిగా లేదని పదవిని విరమించారు.

పాలస్తీనాలో జూన్ 10 వరకు యుద్ధవిరమణ వాయిదా

మధ్యవర్తి బెర్నాడోట్ మంతనాలు

అమ్మాన్, జూన్ 7: పాలస్తీనాలో పోరాడుచున్న అరబ్బులును యూదులును తమ పోరాటమును తాత్కాలికముగా నైనటనే నేటిమధ్యాహ్నమునకు నిలిపివేయవలెనని అయిక్యరాజ్య సమితి ఆదేశించెను. కాని యీ యుద్ధవిరమణ గురువారము మధ్యాహ్నమునకైనను తప్పక జరుగవలెనని గడువు హెచ్చింపబడెను.

ఉభయపక్షములకు మధ్యవర్తిగా ఐక్యరాజ్యసమితిచే పంపబడిన కవుంటు ఫోల్క్ బెర్నాడోట్‌గారు యీ గడువు హెచ్చించిరి.

యూదులుపాలస్తీనాలోనికివలస వచ్చుచున్నారు. వీరివలస విషయమైన సమస్య ముందుగా పరిష్కారమైనతప్ప యుద్ధవిరమణ విషయమై అరబ్బులు యోచింపజాలమని రి. అందువల్ల గడువు హెచ్చింపబడెను. ఇరాకు నాయకులతో మాట్లాడుటకై నేడు కవుంటు బెర్నాడోట్‌గారు బాగ్దాదు నగరమునకు విచ్చేసిరి. నిన్నటిదినము బెర్నాడోట్‌గారు ట్రాన్స్‌జోర్డానకు ముఖ్యనగరమైన అమ్మాను నగరమునకువచ్చి ట్రాన్స్‌జోర్డాను రాజైన అబ్దుల్లారాజుగారితో రెండున్నర గంటలసేపు మాట్లాడిరి.

పాలస్తీనాలోని పోరాటమును ఉభయపక్షములు 4 దినములవరకు ఆపవలెనని నిన్నటివారమంతిలి ఆజ్ఞాపించినది. ఈ ఉత్తరువును జారీచేసిన దాదిగా ఇంతవరకు కవుంటు బెర్నాడోట్‌గారు టెయిరో, అమ్మాన్, కీరూట్, హైఫా, టెల్‌అవీవ్ నగరములకు వెళ్లియుండిరి. ఈమధ్యవర్తి తన శాంతి రాయబారాలు ఒకవైపున జరుపుచుండగా. ఈజిప్టు ప్రభుత్వసేనలు కొత్తగా జెరూసలేము మీదకు దండయాత్ర సాగించుచున్నవి. నగర దక్షిణ భాగముమీద ఫిరంగులు కాల్చబడెను. ఈ కొత్త యుద్ధము లేము యూదుల ఆక్రమణలోనున్నవి. కొత్త యుద్ధము లేముకు 4 మైళ్ళ దూరములోనున్న బెత్లెహేము నగరమందు యీజిప్టుసేనలు మకాము యేర్పరచుకొనియున్నవి.

ఉత్తర పాలస్తీనా రంగములో సిరియా సరిహద్దులవద్ద జరుగుచున్న పోరాటములో 250 మంది యూదులు మరణించిరి. సిరియను సేనలు ఆలెనాను సేనలు మార్కియా కాబారు అను రెండు గ్రామములను ఆక్రమించెను. కిన్నెరెత్ వద్ద యూదు పంతికుల ముఖాతాలాకు మకాముకలరు. దీనిమీద సిరియను సేనలు ఫిరంగులు కాల్చెను. 80 మంది యూదులు మరణించిరి. మిషాగు జిరాడేను సిరియనులచే ముట్టడింపబడెను. ఈ ముట్టడిలో యూదులు 150 మంది నష్టపోరి.

ఇరాకు సేనలు తుల్కారం ప్రాంతంలోని ఆన్ అఫాలా అనే ప్రదేశమునమీద తీవ్రంగా బాంబులు వేసెను. తుల్కారాంకు దక్షిణంగా ఉన్న షువాకాయి అనే గ్రామమును ఇరాకు సేనలు ఆక్రమించెను. అచట చాలామంది యూదులు ఖైదీలుగా పట్టుకోబడిరి. చాలా ఆయుధ సామగ్రి కూడా స్వాధీనపరచుకోబడెను.

సాదీ అరేబియా నుంచి వచ్చిన సేనలు యీజిప్టు సేనలతో కలిసి పాలస్తీనాలో యూదులపై యుద్ధము చేయుచున్నవి. కొత్తగా రూపొందిన లేము నగరములోని హీబ్రూ విశ్వవిద్యాలయమున్న హడస్సా ఆస్పత్రియున్నూ అరబ్బులకు లొంగిపోయెను.

యూదులకు సామగ్రులను తీసికొని పోవు నాపలేక్షనను యీజిప్టు తేపులలో నిక్కి వచ్చినయెడల అట్టి సరుకు వశపరచుకోబడునని యీజిప్టు ప్రభుత్వము ప్రకటించెను. ఇరాకు సరిహద్దుల ప్రాంతములో పంచమాంగదళములో చేరిన నారు న్నయుడల అట్టివారిని నిరతి పట్టుకొనుటకై ఇరాకు పోలీసుదళములు జాగ్రత్తగా పనిచేయుచున్నవి. ఇరాకులోనికి ప్రవేశించెడి వారినందరిని పరీక్షించుచున్నారు.

బెర్నాడోట్‌గారితో ట్రాన్స్‌జోర్డాను రాజు సంభాషణ

నిన్న ట్రాన్స్‌జోర్డాను రాజైన అబ్దుల్లాగారు కవుంటు బెర్నాడోట్‌గారితో రెండు గంటలసేపు మాట్లాడిరి. ఈ సంభాషణానంతరమున అబ్దుల్లాగారు పత్రికా ప్రతినిధులతో యిలా అన్నారు. "నేను అరబ్ సేనలకు సేనాధిపతినే. కాని, సంధి రాయబారములను మాటలాడవలసిన నాతో కాదనియు అరబ్బీరాజ్యసమితితో మాట్లాడవలెననియు బెర్నాడోట్‌గారితో చెప్పితిని. అమెరికా ప్రెసిడెంటును ట్రూమాను తిరిగి ప్రసిడెంటు పదవికి ఎన్నికలలో కాంక్షించి ఎన్నుకోబడవలెనని కోరుచున్నాను. అందువలిత్తనై పాలస్తీనాలోని యూదులు కొత్త స్వతంత్రరాజ్యమును ట్రూమాను స్థాపించెను.

యూదీయ స్వతంత్ర రాజ్యమును సక్రమమైన రాజ్యముగా నిర్మించుటలో అమెరికాకు రష్యాకు కొన్ని తంత్రాలోచనలుండగలవు.

హైఫాలో ఇజ్రాయేలు స్వతంత్ర రాజ్య విదేశాంగ మంత్రి మోషెషెర్టాకతో బెర్నాడోట్‌గారు మాట్లాడిన విమ్మటను అచట ఒక హగానా నాయకునితో మాట్లాడిన విమ్మటను ట్రాన్సుజోర్డానకు వచ్చిరి. ఇక్కడ మాట్లాడిన విమ్మట విమానంమీన కైరో నగరానికి వెళ్లిరి. అరబ్బు రాజ్యాల సమితియొక్క రాజకీయ కమిటీ ట్రాన్సుజోర్డాను ముఖ్య నగరమైన అమ్మాను నగరంలో మంగళవారం నాడు సమావేశమగును. యుద్ధవిరమణ విషయములో ఆరబ్బీ రాజ్యసమితి ఒక నిర్ణయమును ప్రకటించును. వారి సిఫార్సులనే నేను అనుసరించెదను.

యుద్ధ విరమణకేవు ఆరంభము కాగలదు. 4 వారాలవరకు యుద్ధం చాలించవలెనని అయిక్యరాజ్యసమితి కోరుచున్నది. ఆ విషయమై అరబ్బులతోను యూదులతోను బెర్నాడోట్‌గారు మాట్లాడుచున్నారు.

ఈ పాలస్తీనా సమస్య ఆసియాఖండాన్ని, ఆఫ్రికాఖండాన్ని కూడా బాధించే సమస్యయైయున్నది. ఇది ముందు ఖండాంతర మహాప్రపంచసంగ్రామానికి దారితీయవచ్చును. ఈ మహాసంగ్రామంలో అమెరికా, రష్యా మొదలైన రాజ్యాలన్నియు తలుల్కొనగలవు అని ట్రాన్సుజోర్డాను రాజైన అబ్దుల్లారాజు చెప్పిరి.

రైల్వే కార్మికులలో తరగతుల విభజన

ప్రత్యేక కమిటీ నిర్ణయాలు

న్యూఢిల్లీ, జూన్ 5: రైల్వే కార్మికులలో నిపుణుల (స్కిల్డ్) ను, సాధారణుల (అన్‌స్కిల్డ్) ను తరగలివారీగా విభజించే నిమిత్తం, వివిధ రైల్వేలలోనూ వున్న తరగతులను సమన్వయం చేయటానికీ, ఇండియా ప్రభుత్వం మార్చిలో చివరలో నియమించిన ప్రత్యేక కమిటీ ప్రభుత్వమునకు తన నివేదికను అందచేసినది. ప్రభుత్వము దాని నామోదించి, తక్షణం అమలుజరపమని వివిధ రైల్వేలకు ఆజ్ఞాపించినది.

ఈ ప్రత్యేక కమిటీ అధ్యక్షుడు టి. వాటర్‌హౌస్, ఆర్. ఎ. ఫ్లెడ్గికర్, కె. రామచంద్రన్‌లు సభ్యులు. వివిధ తరగతులకు నిర్ణయింపబడిన జీతములను అన్వయింపజేసే నిమిత్తం రైల్వే వర్క్‌షాపులలో పనిచేసే కార్మికులలో నిపుణులను, సాధారణులను విభజించటము, వివిధ రైల్వేలలో ఒకేపనిని చేస్తూ, వివిధ తరగతులుగా వున్నవారిని ఒకేతరగతిలో నిలిపివేయటమూ ఈ కమిటీ సూచించినది.

ఈ కమిటీ నివేదిక ఈ కింది విధంగా ఉన్నదని రైల్వేబోర్డు ప్రకటించినది.

"నిపుణుల, సాధారణుల తరగతులను సరిగా నిర్వచనచేయని పరిస్థితులలో ఒక పరీక్ష (ట్రేడ్ టెస్ట్) ను జరిపి దానివలన వారితరగతిని నిర్ణయించవలెను. సాధారణ కార్మికులకు నిపుణులకుగలదానా ఇచ్చే నిమిత్తం ఈ పద్ధతిని అనుసరించవచ్చును. 3 సం॥ లు సాధారణ హోదాలో పనిచేసిన కార్మికులకి ఒక ప్రాథమిక పరీక్షనుపెట్టి, అందులో సెర్టిఫికేట్ 'జేనిక్ గ్రేడ్ స్కిల్డ్' హోదాను ఇవ్వవలెను. ఎప్రెంటిసులుగా పనిచేస్తున్న కార్మికులు ఎప్రెంటిస్ గడువు పూర్తికాగానే "నిపుణులుగానే ఎన్నబడతారు."

ఈ కమిటీ అన్ని రైల్వేలకు వర్తించి నిపుణుల, సాధారణ తరగతులపట్టికను, ప్రతి రైల్వేకు ఇటువంటి పట్టికలను ప్రత్యేకంగానూ తయారుచేసినది. ఈ పట్టికలను అనుసరించి 'నిపుణులు'గా ఉండుటకు అర్హత లేని కార్మికులు ప్రస్తుతం నిపుణులుగా ఎన్నబడుచుండేరు, అతడు నిపుణులకిగల జీతాన్నే పొందుతూ వచ్చునని అతడు నిపుణులకిగలదానా సంపాదించిన తరువాత ప్రమోషన్ ఇవ్వవలెననీ, ప్రభుత్వం నిర్ణయించినది.

టారిఫ్‌బోర్డు ప్రశ్నావళి

న్యూఢిల్లీ, జూన్ 6: పలకలు, బలపాలు, హైడ్రాలిక్ ప్రెస్ క్లాయిడ్. పట్టు, కృత్రిమపట్టు, పత్తి, నక్కెర పరిశ్రమల విషయమై టారిఫ్ బోర్డువారి ప్రశ్నావళిని నిర్ణయించనున్నారు. ఈ వస్తువులను ఉత్పత్తి చేయువారు, వారి విషయమై ప్రశ్నలవారు ఈ ప్రశ్నావళిలను తెలియచేయవచ్చునని ఒక ప్రకటన తెలుపుచున్నది. (ఆ. ప్రె.)

హైదరాబాద్ పై తదిసంప్రతింపులు

(1-వ పేజీ తరువాయి)

వర్గములను నెలకొల్పవలెనని అధికారవర్గముల అభిప్రాయమై ఉన్నది. సంస్థానములో శాస్త్రీయ ప్రభుత్వము ఏర్పడగానే, అది సంయుక్త నియోజకవర్గముల పద్ధతిపై రాజ్యాంగపరిషత్తును నిర్మించవలెననీ, నూతన రాజ్యాంగము రచింపబడువరకూ, రాజ్యాంగపరిషత్తే శాసనసభగా స్వీకరించవలెననీ ఇండియా ప్రభుత్వము ప్రతిపాదించినట్లు తెలియుచున్నది.

హైదరాబాదు రాయబారవర్గమువారు న్యూఢిల్లీలో వచ్చే బుధవారం వరకు ఉందురని తెలియుచున్నది.

ఢిల్లీవర్గాల ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 6: భారత ప్రభుత్వము చేసిన నూతన ప్రతిపాదనలపై హైదరాబాదు రాయబారవర్గమునకూ, ఇండియా ప్రభుత్వమునకూ సూత్రప్రాయముగా సమాధానము కుదిరెననీ, ఈ వారాంతములోగా ఇండియా హైదరాబాదు వివాదశాశ్వతముగా పైసలా అయి ఒడంబడికమీద దస్కతులు పెట్టుట కూడా పూర్తియగుననీ నేటిరాత్రి సూచనగా తెలియవచ్చినది.

హైదరాబాదు ప్రధానమంత్రి లాయిక్ అలీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూతో నేటిరాత్రి 90 నిముషములసేపు సంభాషణ జరిపి నైజాం ప్రభుత్వముయొక్క అభిప్రాయములను సవివరముగా ఆయనకు ఎరుకపరచెను. హైదరాబాదు ప్రతినిధివర్గమునకు చెందిన ఒకసభ్యుడు నేటిరాత్రి యు. పి. ఐ. విలేఖరితో ప్రసంగించుచూ ఇట్లనెను:- "ఈ పర్యాయము మా ప్రధాన మంత్రి నైజాంపద్ద ఇండియాతో రాయబారములు జరుపుటకు సంపూర్ణాధికారము తీసుకొని మరీ వచ్చినాడు. అప్పుడే ఉభయపక్షములకు సూత్రప్రాయముగా ఒడంబడిక కుదిరినదని కూడ చెప్పవచ్చును. వివరములు తేలిపోయిన మరుక్షణమే ఒడంబడికమీద దస్కతులు చేసుకోవచ్చును. సంఘర్షణను నివారించవలెనని ఉభయపక్షములూ కనీసం హైదరాబాదుఅయినా తాపత్రయపడుతున్నదని నేను చెప్పగలను.

మీనన్‌తో లాయిక్‌అలీ రెండవ సమాలోచన

న్యూఢిల్లీ, జూన్ 7: హైదరాబాద్ సమస్యపై ఈ మధ్యాహ్నం నైజాంప్రధాని లాయిక్ అలీ భారతప్రభుత్వ సంస్థానశాఖ కార్యదర్శి వి. పి. మీనన్‌గారిని దర్శించి సంప్రతించాడు. ఈ సమావేశసమయంలో గవర్నర్ జనరల్ మౌంట్‌బాటెన్ కూడా కొంతసేపు హాజరైనాడు.

ఎంతదూరమైన దిగివచ్చి రాజీచేసుకొనుటకు హైదరాబాదు సిద్ధముగా నున్నది; సంఘర్షణ హైదరాబాదుకు వినాశహేతువు అవుతుందని మేము ఎరుగుదుము. మత పైషమ్యములూ ఉద్రేకములూ రోజు రోజుకూ పెరిగిపోవుచుండుటవలన ఈ సమస్య తక్షణమే పరిష్కారము కావలసిన ఆగత్యం ఏర్పడినది."

నైజాం ప్రభుత్వం ఎదురు ప్రతిపాదనలు

హైద్రాబాదు, జూన్ 6: ఇండియా హైద్రాబాదుల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనను పరిష్కరించుటకు ఈ సారి జరుపుచున్న రాయబారములు కూడా విఫలమైనట్లే, పైలిపైట్ ద్వారా సమస్యను తేల్చవలెనని ఇండియా ప్రభుత్వం చేసిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనకు హైద్రాబాదు ప్రభుత్వం అంగీకరించవచ్చునని విశ్వసనీయముగా తెలియుచున్నది. భారత ప్రభుత్వపు ప్రాథమిక ప్రతిపాదనకు నైజాం ప్రభుత్వం చేసిన సవరణలు ఇండియాకు అంగీకారయోగ్యము కానిపక్షములో, ప్రత్యామ్నాయ ప్రతిపాదనగా ఇండియా సూచించిన ప్లెబిసైట్‌కే తాము సమ్మతించెదమని ఆఖరిమాటగా తెలుపుటకు రాయబారవర్గమువారికి అధికారము నీయబడెను.

నైజాంచేసిన ఎదురు ప్రతిపాదనలు ఇండియా ప్రభుత్వమునకు సమ్మతమయే పక్షములో ఇండియా ప్రభుత్వముతో జంటనే సమాధానము కుదుర్చుకొనుటకు కూడ రాయబారవర్గమునకు అధికార మివ్వబడెను. హైదరాబాదు చేసిన ఎదురు ప్రతిపాదనలు ఈరీతిగా ఉన్నవని తెలియుచున్నది:

1. రక్షణ, విదేశీయ వ్యవహారములు, రాకపోకలు ఇండియా ప్రభుత్వమునకు అప్పగించుటకు సంస్థాన ప్రభుత్వము సిద్ధముగానే ఉన్నది. కాని ఈ 3 శాఖలలోనూ ఇండియా ప్రభుత్వం చేసే శాసనములన్నిటినీ హైదరాబాదు ప్రభుత్వం కూడా చేయవలెననీ, సంస్థాన ప్రభుత్వం దేనంతట తాను అనురూపమైన శాసనములను చేయుని పక్షంలో ఇండియా ప్రభుత్వం చేసే శాసనములే హైదరాబాదుకు కూడా విధిగా వర్తింప జేయబడుననీ, భారతప్రభుత్వం చట్టసవరణకు హైద్రాబాదుకు సమ్మతించాడు.

2. ఏ శాసనమైనా సంస్థానముయొక్క యోగక్షేమములకు విరుద్ధమైనదని ప్రభుత్వము భావించేయెడల, దానిని తిరస్కరించుటకు సంస్థానమునకు అధికారముండవలెననీ నైజాం అభిప్రాయమై వున్నది.

3. ఆంతరంగిక వ్యవహారములవిషయ ఇండియా యూనియన్‌తో ఒడంబడిక చేసుకొనడం అనేది చాలా అసంభవమని సంస్థాన భావించుచున్నది. కాగా రాజ్యపరులెవరన్న అన్నదాన్ బట్టి, శాస్త్రీయ ప్రభుత్వములలోనూ, రాజ్యాంగపరిషత్తులోనూ శాసనసభలోనూ ఉభయవర్గములకు సామాన్య ప్రాతినిధ్య మిచ్చుటకు ప్రభుత్వము సిద్ధముగా నున్నది.

ఈ ఎదురు ప్రతిపాదనలు అంగీకారం కాని పక్షములో, ఇండియా ప్రభుత్వం ఆదిలో సూచించిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనకు నైజాంప్రభుత్వం సమ్మతించినట్లు అనగా సంస్థానములో ప్లెబిసైట్ జరుపుటకు నైజాం అంగీకరించును ప్లెబిసైట్ జరుపుటయే తప్పనిసరియైనచో, ప్రస్తుతం అమలులోవున్న యథాతథపు ఒడంబడికను ఇంకా కొంతకాలం రకు పొడిగించవలసిందని నైజాం ప్రభుత్వం ఇండియాకు కోరవచ్చును, కారణం, ఇట్టి యథాతథపు ఒడంబడిక కాలపరిమితి నవంబర్‌తో అంతమౌతుంది, ఇంత స్వల్పకాల వ్యవధిలోప్లెబిసైట్ జరుపుట సాధ్యం కాకపోవచ్చును.

అవకాశం జారవిడువద్దని నైజాంకు సలహా

హైద్రాబాదు, జూన్ 6 హైద్రాబాదు మంత్రివర్గము నిన్న జరిపిన సమావేశ పరంపరలో అంతిమ నిర్ణయమునకు రాలేకపోయినందున, మళ్లీ ఇవాళ ప్రాద్దున సమావేశమైనది. ప్రధానమంత్రి లాయిక్ అలీ అధ్యక్షతవహించెను. ఇండియా యూనియన్‌తో ప్రస్తుతం ఆరంభదశలో ఉన్న సంప్రతింపులను కొనసాగించు నిమిత్తం లాయిక్‌అలీ నాయకత్వమున హైద్రాబాదు రాయబారవర్గం ఢిల్లీకి తక్షణమే విమానంమీద బయలుదేరి వెళ్లవలెనని మంత్రివర్గం రెండుగంటలు చర్చ జరిపినమీదట నిర్ణయించెను.

రాయబారవర్గంలో సభ్యులు: ప్రధాన మంత్రి లాయిక్‌అలీ; ఉపప్రధాని కింగశ్రీ వెంకట్రామారెడ్డి; పబ్లిక్‌వర్క్స్ మంత్రి అబ్దుల్ రాఫ్; రాజ్యాంగ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్; విదేశీ వ్యవహార కార్యదర్శి జమీల్ అహ్మద్, ప్రచారశాఖ డెప్యూటీ డైరెక్టరు ఖుర్షీద్ రసూల్, రాయబారవర్గంతో కూడా వెళ్లెదరు. నెలకు నవంబర్‌లో యథాతథపు ఒడంబడిక జరిగినప్పుడు, నవాబ్ మోయిన్ నవాజ్ జంగ్ బహదూర్ నాయకత్వమున ఢిల్లీకి వెళ్లిన రాయబారవర్గములో వెంకట్రామారెడ్డిగారు సభ్యులుగా ఉండిరి. అబ్దుల్ రాఫ్ మజ్లిస్ కార్యాచరణసంఘమునకు మాజీ అధ్యక్షుడు. ఈయన రాయబారవర్గపు సభ్యుడుగా ఢిల్లీ వెళ్లుటకిదే ప్రథమం. రాయబారవర్గ సభ్యులు హకీంపేట విమానాశ్రయంనుండి ఇవాళ మధ్యాహ్నం సరిగా 12 గంటకు ఒక ప్రత్యేక విమానంమీద ఢిల్లీకి బయలుదేరిరి. రాయబారవర్గం పండిట్ నెహ్రూతో సాయంత్రం కలుసుకొనును. వీరు ఢిల్లీనుండి మంగళవారం నాడు గాని బుధవారం నాడు గాని తిరిగి వచ్చెదరని అనుకొనుచున్నారు. పరిస్థితి నిన్నటివరకు నిరాశాజనకముగానే కనిపించినది. కాని నేటి మంత్రివర్గ సమావేశముతో వ్యవహారం మళ్లీ కొంత మెరుగు అయిందని చెప్పవచ్చును.

రాయబారవర్గమునకు ఒడంబడిక చేసుకొను విషయములో కొంతస్వేచ్ఛ అధికారము ఇవ్వబడినవి, కాని అది సంపూర్ణాధికారంకాదు. అందుచేత నైజాంతో సంప్రతింపుటకు రాయబారవర్గము హైదరాబాదుకు మళ్లీ ఇంకొక పర్యాయం తిరిగి రావలసివచ్చునేమో చెప్పలేము. ఇండియాతో కొత్తగా ఒడంబడిక చేసుకొనుటకు ఇంతకన్న మంచితరుణం దొరకదని, ఈ అవకాశాన్ని జారవిడువద్దనీ, నైజాంకు ఆయన సలహాదారులు హితబోధ చేసినరని కూడ తెలియుచున్నది. మౌంట్‌బాటెన్ నిష్క్రమించిన తరువాత ఇండియాతో శాంతియుతముగా సమాధానము కుదుర్చుకొనుటకు కూడ రాయబారవర్గమునకు అధికార మివ్వబడెను. హైదరాబాదు చేసిన ఎదురు ప్రతిపాదనలు ఈరీతిగా ఉన్నవని తెలియుచున్నది:

1. రక్షణ, విదేశీయ వ్యవహారములు, రాకపోకలు ఇండియా ప్రభుత్వమునకు అప్పగించుటకు సంస్థాన ప్రభుత్వము సిద్ధముగానే ఉన్నది. కాని ఈ 3 శాఖలలోనూ

ఏక ప్రపంచ వ్యవస్థ స్వరూపం

రామకృష్ణ దాల్మియా చిత్రణ

న్యూఢిల్లీ, జూన్ 5: "ఒకే జీవుని బిడ్డలమై, లేక ఒకే విశ్వాత్మలోని భాగములమై ప్రపంచ ప్రజలందరము ఒకే జాతిగా, ఒకే కెంబాడ్రిండ, ఒకే కరెన్సీతో, ఒకే భాషను మాట్లాడుచు జీవించుటకు ప్రయత్నింపవలెను. అన్నింటికంటె సరళమైన భాషను ప్రపంచ భాషగా స్వీకరించి, అవసరమైతే వివిధ భాషలను కూడ అభివృద్ధి చేసుకోవచ్చును." అని ప్రముఖ పారిశ్రామికుడు సేఠ్ రామకృష్ణ దాల్మియా "ఏక ప్రపంచ ప్రభుత్వముపై కొన్ని సూచన లిచ్చుచు నేడొక పత్రికా ప్రకటన చేసెను. ఆతని సూచనలిట్లున్నవి.

"ఏక ప్రపంచమును సాధించుటకు పత్రికలు, ఉపన్యాసములు, రేడియోలు, సంఘములద్వారా మనము ప్రచారము చేయవలెను. మనంతట మనము ఏక ప్రపంచమును స్థాపింపక పోయినచో ప్రకృతియే కరువులు, వరదలు, ప్రళయము, భూకంపములు, ఏటవలే లేక అంతకంటె వినాశకరమైన యుద్ధములద్వారా బలవంతముగా ఏక ప్రపంచమును స్థాపింపగలదు."

తన ఊహాచిత్రము ప్రకారము ప్రపంచ ప్రభుత్వ మెట్లుండునో దాల్మియా ఇట్లు చెప్పెను.

"ప్రపంచమందలి వయోజనులందరు కలిసి ఒక అధ్యక్షుని ఎన్నుకొందురు. అధ్యక్షుడని కాలపరిమితి 10 ఏండ్లు. 5 ఏండ్ల కాలపరిమితితో ఒక పైన్యాయస్థుని కూడ వారు ఎన్నుకొందురు. వీరు తమ పనిని సరిగా నిర్వహింపలేకున్నచో వారిని తొలగించి తిరిగి మరొకరిని ఎన్నుకొనుటకు ప్రజల కధికారముండును.

అధ్యక్షునికి సేనాధిపతికి తమ విధానముల ప్రకారము పనిచేయుటకు సర్వాధికారము లుండును. అయితే అతడు ప్రజా శ్రేయస్వభావుడగుటకే పనిచేయవలెను.

ప్రపంచరాజ్యములో అందరికి సమాన హక్కులు, అవకాశములుండును. పరిశ్రమలు, వర్తకము జాతిపరమైయుండును. అయితే ప్రపంచరాజ్య పేర్పడువరకు పరిశ్రమలు జాతీయ మగుట నాకిష్టము లేదు. ముఖ్యమైన పరిశ్రమలు తప్ప మిగిలినవి స్వంతపెట్టుబడిదారుల చేతులలోనే ఉండి తీరవలెను. అన్ని పరిశ్రమలు జాతీయమైనచో పెట్టుబడిదారీ విధానమున్న దేశములో పరిశోధనట కష్టమగును.

ప్రపంచరాజ్య పేర్పడువరకూ కార్మికుల జీతములను నిర్ణయించుటకు ప్రభుత్వములు కొందరు ప్రముఖులను నియమించవలెను.

కార్మిక యూనియన్లను సమ్మెలను ప్రభుత్వములు అణచివేయవలెను. ప్రపంచ ప్రభుత్వములో అన్ని పరిశ్రమలు జాతీయమై యుండును. గనుక అక్కడ యజమాని, కూలి అనే ప్రశ్నయే రాదు. అప్పుడు పనివారందరికి ఏదో విధముగా పరిశ్రమల లాభములలోనూ కొంతకును."

ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘము

ఇండోనేసియా ప్రత్యేక ప్రాతినిధ్య వాంఛ

కోట్టకర్తా (ఇండోనేసియా) జూన్ 6: ఇండోనేసియను రిపబ్లికు దక్షిణ యుద్ధమాన్యమున, అనగా దక్షిణాయభాగ వర్గములో అంతర్భాగముగా యిప్పుడు ఉదయమండలములో జరుగుచున్న ఆసియా, దూరప్రాచ్య సంఘ భేటీలో వేర సిద్ధిగా నున్న పనుమాట నిజముకాదని రిపబ్లికన్ ప్రభుత్వ వర్గముల వారు నేడు చెప్పినట్లు రిపబ్లికన్ వార్తా సంఘము అంటారా నేడు ప్రకటించెను. ఇదివరకు సంఘములో అపోషియేటు సభ్యుడుగా తమకు ప్రత్యేక ప్రాతినిధ్యము వుండవలెనను కోర్కెను రిపబ్లికన్ ప్రభుత్వమువారు వదలుకొనలేదు. ఆ కోర్కెను యిప్పటికీ వారు అంటిపెట్టుకొనియున్నారు. ఉదయమండల సభలో పాల్గొనుచున్న రిపబ్లికన్ రాయబారవర్గము రిపబ్లిక్ ప్రయోజనములను కనిపెట్టియుండుట మాత్రమే గాక ఇండోనేసియా ఆంతరిక ఆర్థిక శ్రేయములను కాపాడుటకు యితర ఇండోనేసియా ప్రతినిధులతో సహకరింప సిద్ధముగా నున్నారు.

రిపబ్లికన్ ప్రభుత్వ పైభరి న్యూఢిల్లీలో నున్న రిపబ్లికన్ ప్రతినిధి డా॥ సుదర్సోనో తెలియజేయబడినది. అని డచ్చువారి సంఘము తెలిపెను.

లండన్ చేరిన రష్యన్ సైనికోద్యోగి

"టూ సి ఏ జెన్సీ" విచిత్ర కథనం

మాస్కో, జూన్ 6: జర్మనీనుండి ఒక సోవియెట్ లెఫ్టినెంటు కర్నల్‌ను బ్రిటిష్ అధికారులు లండన్ కెత్తుకొనిపోయిరని రష్యా చేసిన ఆరోపణకు జవాబుగా, "ఆతడు తిరిగి రష్యా వెళ్లకలసి వచ్చునను భయముతో తనంతట తానే బ్రిటన్ వచ్చినవాడనీ, తిరిగి తనంతట తానే జర్మనీకి తిరిగి పోయెనని బ్రిటిషు విదేశాంగ శాఖ నేడు ప్రకటించినది.

రష్యన్ వార్తా సంస్థ ట్రాస్ ప్రకటించిన విచిత్ర కథ ఇట్లున్నది.

ఏప్రిల్ 28 న బ్రెమెన్ రేవు పట్టణపు అమెరికన్ డైరెక్టరు సి. ఆర్. క్లైన్ సోవియెట్ కర్నల్ టాసోయాన్‌ను తనయింటికి విందుకు పిలిచి, విందు తరువాత కారులో పికాడిలీకు తీసుకుపోవలెను. టాసోయాన్ ప్రక్కన కూర్చున్న ఇద్దరు వ్యక్తులు కొంతమారము పోయిన తనుక, సూదాస్తుగా ఆతని చేతులకు సంకెళ్లుతొడిగి ఆతనిని బ్రిటిషు జర్మనీకి తీసుకుపోయిరి. తెల్లవారిన తరువాత ఫీల్డుమార్షల్ మాంట్గోమెరీ స్వంత విమానములో కర్నల్ టాసోయాన్‌ను లండన్ తీసుకుపోయి ఆతనిని ఒక మేడలో జైలీగా ఉంచి "సోవియెట్ యూనియన్‌లో కంటే ఇక్కడ నీకు సుఖము. రష్యాను మాతో కలిసి ఎదుర్కొనుము." అని నచ్చచెప్ప ప్రయత్నించి, విఫలులై, చివరకు ఆతనిని బాగుగా కొట్టిరి. తామాతనిని ఏమీ బాధ పెట్టనట్లు ఆతనే ఒక లేఖ వ్రాయించుకొని బ్రిటిష్ అధికారులు యత్నించిరి కాని ఆతడు ఒప్పుకోలేదు.

మే 6 వ తేదీన టాసోయాన్ తప్పించుకొని అప్పుడు జరుగుచున్న ఒలింపియా ప్రదర్శనములో జొరబడి "నేను సోవియెట్ కర్నల్‌ను, నన్ను అన్యాయముగా యెత్తుకొని వచ్చిరి. నన్ను లండన్‌లో నిరవ్యక్తరాయ బారబర్గముర్దకు చేర్చుడు." అని కేకలు వేసెను. ఎవ్వరును ఆ మాటలు వినిపించుకోకపోగా పోలీసు లాతనిని పట్టుకొని తిరిగి రెండు వారములబాటు బంధించిరి. ఈలోగా ఆత డనేకమార్లు కొట్టబడెను. చివర కాతనిని తీసుకువచ్చి బెర్లిన్‌లో వదలిపెట్టిరి."

ఈ కథను బ్రిటిష్ ప్రకటనలు నేడు ఖండించినవి.

మధురలో కమ్యూనిస్టుల అరెస్టు

మధుర, జూన్ 6: ఊరేగింపులు జరుపరాదనెడు ఉత్తరువుల నుల్లంఘించి ఊరేగింపు జరుప ప్రయత్నించిన కమ్యూనిస్టులను పోలీసులపన్నాడి 18 మందిని కట్టడిలోనికి తీసికొనిరి. శాంతియుతముగా వెళ్లిపోవలెనను హెచ్చరికను వీరు పెడచెవినిబట్టిరి. పోలీసులపై రాళ్లురువ్విరి. ఒక డిప్టీ పోలీసు సూపరింటెండెంటుకును మరి రెండు ఇన్‌స్పెక్టరులకును గాయములు తగిలెను. అందుపై పోలీసులు వారిని పన్నాడి పట్టుకొనిరి. ఆ. ప్రె.

నజీముద్దీన్‌కు ఇండియా పాకిస్తాన్ ఐక్యతాసంస్థ విజ్ఞప్తి

లండన్, జూన్ 6: ఇండియా - పాకిస్థాన్ ఐక్యతా సంస్థ (ఇండో-పాకిస్థాన్ యూనిటీ ఫ్రంట్) సారస్వతసంఘం, మత సామరస్య ప్రచారానికి తూర్పు బెంగాల్ ఖైదీ సుహ్రావర్దీని డిటెయిన్ చేసినందుకు నిరసిస్తూ ఆయనకా అవకాశాన్నివంటనే ఇమ్మని తూర్పు బెంగాల్ ప్రధాని ఖ్వాజా నజీముద్దీన్‌కు ఒక సందేశాన్ని పంపినది. (సుహ్రావర్దీ విడుదల అయినాడు.)

సంగ్రహ వార్తలు

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశము యీ నెల 12 న నీరాలలో జరుగును.

ఒంగోలు మునిసిపల్ హైస్కూలు పూర్వ విద్యార్థుల సంఘ వార్షికోత్సవము శ్రీ కె. పట్టాభిరామయ్యగారి అధ్యక్షతను జరిగెను. కొత్త సంవత్సరానికి అధ్యక్షులుగా ఎన్. శేషగిరిరావు, కార్యదర్శులుగా టి. రాఘవమూర్తి, కె. గోపాలరావుగార్లు ఎన్నికైరి.

రాజమహేంద్రవరం చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయసంఘ కార్యవర్గ సమావేశం శ్రీ యక్కల లక్ష్మీరాజుగారి అధ్యక్షతను యీ నెల 2 న జరిగెను. మదరాసు ప్రభుత్వ రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు దువ్వూరి చేతితో పారిశ్రామిక నగరు శేఖరు స్థాపన సందర్భమున జూన్ 12 న రాజమండ్రి వచ్చునపుడు సన్మానపత్రము సమర్పించుటకు నిర్ణయించిరి.

ఆస్ట్రేలియన్ గ్రంథకర్త హెచ్చరిక

సిడ్నీ, జూన్ 6: "ఏకో విధముగా ఇతర దేశములతో మాత్రమే సంబంధములు పెట్టుకోకపోయినచో ఇండియా, బ్రిటిష్ పాలనకు పూర్వముండిన అరాజకములోపడిపోగలదు." అని ఆస్ట్రేలియన్ చరిత్రకారుడు పాల్ మేక్‌గూరీ "మూల్య ప్రపంచ వ్యవస్థకు ఆస్వేషణ" అను ఒక పుస్తకములో వ్రాసెను. ఈ గ్రంథ మిప్పుడు ముద్రణలో నున్నది.

"బ్రిటిష్ కామన్వెల్త్ విధానము ఆదర్శప్రాయమైనది. ప్రపంచము రక్షింపబడవలెనన్నచో బ్రిటిష్ కామన్వెల్త్‌వంటి విధానమును అనుసరించితీరవలెను." గ్రంథమంతయు ఇచ్చి ధోరణిలో నున్నది. ఇండియాను గురించి వ్రాయుచు మేక్‌గూరీ ఇట్లన్నాడు.

"బ్రిటిషు అధికారమే ఇండియాలో ఇంకా నిలిచి ఉన్నట్లయితే నయానా, భయానా సంస్థానములను, ముస్లిములను ఇండియన్ యూనియన్‌లో నే ఏకం చేయగల్గెడిది. హిందూ అధిక సంఖ్యాకులు నిర్మించిన కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యమునకు సంస్థానాధీశులు, ముస్లిములు ఎప్పటికీ ఒప్పుకోరు. ఆ పని బ్రిటిష్‌వారికే చేతనగును.

అసలు ఇండియాసమస్య, బాధ్యత బ్రిటిష్‌వారికి తొలగిపోయినకొద్దీ, ఆ భారమంతా ప్రపంచానికి చుట్టుకొనుచున్నది. ఇండియానుండి బ్రిటిష్‌పాలనను రద్దుచేయు ప్రయత్నించిన ఇండియనులు, ఇతర దేశీయులు ప్రపంచమునకు తీరని చిక్కును తెచ్చిపెట్టినారు." అని మేక్‌గూరీ వ్రాసెను.

కదలలేని మెదలలేని బ్రిటిష్ కామన్వెల్త్ నూత్న ప్రపంచవ్యవస్థకు దారి తీయగలదనీ, దానిని ఆదర్శముగా తీసికొన్నచో ఇదివర కెప్పుడును ఎరుగని ఐకమత్యమును మనవుడు సాధింపగలడని గ్రంథకర్త ఆశించుచున్నాడు.

'ఇంటర్నేషనల్ కాంస్టెలేషన్' విమానసర్వీస్

రాజకోట, జూన్ 6: ఇండియానుండి బ్రిటన్‌కు ఈమధ్యనే నిర్మింపబడిన "ఇండియా ఇంటర్నేషనల్ కాన్స్టెలేషన్" విమాన సర్వీసు జూన్ 8 వ తేదీన ప్రారంభమగునప్పుడు సౌరాష్ట్ర రాజప్రముఖుడు, నవనగర్ సంస్థానాధీపుడు అయిన జామ్ సాహెబ్ ప్రప్రథమ ప్రయాణీకులలో ఒకడుగా బ్రిటన్ వెళ్ళబోవుచున్నాడు. ఆయన లేనిసమయములో ఆయనస్థానే ఉపరాజ ప్రముఖుడు భావనగర్ సంస్థానాధిపతి రాజప్రముఖుడుగా పనిచేయును. జామ్‌సాహెబ్ నేడు జాంనగర్‌నుండి ఢిల్లీకి వెళ్లుటకుముందు సౌరాష్ట్ర ప్రధాని యూ. ఎన్. ఢేబర్‌తో దీర్ఘ చర్చలు జరిపెను లేపు ఆయన బొంబాయి చేరును.

ఎస్. ఐ. ఆర్. సమ్మె అంతము

తిరుచునాపల్లి, జూన్ 6: ఎస్. ఐ. రైల్వేలో కొన్ని స్థలములలో సమ్మె చేయుచుండినవారిలో బాబాపు అందరు నేటి ఉదయము 10 గంటలలోపుగా పనులలో చేరిరి. సమ్మె బాబాపు అంతమయ్యెనని, లేపు మామూలుపరిస్థితి యేర్పడునని ఒక ప్రధాన రైల్వే శాఖాధికారి చెప్పెను. అ. ప్రె.

సౌరాష్ట్రంలో జమీందార్లకూ రైతులకు తగాదా

రాజకోట, జూన్ 6: సౌరాష్ట్ర యూనియన్‌లో జమీందార్లకు, వారి రైతులకు కొలదికాలము నుండీ జరుగుచున్న తగాయిదాలను స్నేహపూర్వకముగా పరిష్కరించుట అసాధ్యమైనందున, వానిని బలాత్కారముగా పరిష్కరించుటకు సౌరాష్ట్ర ప్రభుత్వము సేనాధిక్రాంతి అర్డినెన్సును జారీచేసినది. పండిన ధాన్యముపై జమీందార్లకూ, రైతులకు తగాదా వచ్చుటచేత ధాన్యమును ప్రభుత్వము స్వాధీనపరచుకొని న్యాయముగా తరువుదకూ పాలుచేయుటకు నిశ్చయించినది.

ఢిల్లీ ఎక్స్‌ప్రెస్

మదరాసు-ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ యిక ముందు స్థిరంగా వాస్తేరు రాయపూరు మీదుగనే నడచునని అధికారులు ప్రకటించుచున్నారు. మదరాసులో ఉదయం 8-40 గం॥ బయలుదేరి మామూలుప్రకారం జెజవాడరకు సా 6-20 గం॥ పోవును. తరువాత నిడదవోలు రా 9 గం॥ విజయనగరం, మరునాడు ఉ 3 గం॥ రాయగడ 8-30 గం॥ లకు చేరి, నాగపూరుమీదుగా ఢిల్లీకి 3 కోజులు రాత్రి 2-5 గం చేరును. ఢిల్లీనుండి వచ్చుబండి నాగపూరురకు ప్రాతఃకాలపు ప్రకారమే వచ్చి, 3 వ నాడు ఉదయం 7-40 గం॥ రాయగడ, 10-56 గం॥ విజయనగరం, 12-20 గం॥ వాస్తేరు, 4-6 గం॥ సామర్లకోట, 7-3 గం॥ నిడదవోలు, 8-56 గం॥ ఏలూరు, 4 కోజుదయం 7-50 గం॥ మదరాసు చేరును.

గుంటూరు జిల్లా కాంగ్రెస్ సమావేశం

రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుల ఎన్నికలు

చెనాలి, జూన్ 6: గుంటూరుజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశము మొన్న మధ్యాహ్నం చెనాలి సత్యనారాయణ టాకీసు హాలులో జరిగెను. వివిధ తాలూకాలనుండి సుమారు 200 మంది సభ్యులు సమావేశమునకు హాజరైరి. ప్రధాన కార్యదర్శి శ్రీ బాచిన సుబ్బారావుగారు సమావేశ కార్యక్రమమును ప్రారంభించుచు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలూరి సుబ్బయ్యగారు మరణించినందున, సమావేశ కార్యక్రమముల నడిపించుటకును తాత్కాలికంగా ఒక అధ్యక్షుని ఎన్నుకొనవలసిందని సభికులను కోరిరి. శ్రీ నడింపల్లి వెంకటనరసింహారావు పంతులుగారు శ్రీ నాగిశెట్టి వెంకటసుబ్బయ్యగారి పేరును ప్రతిపాదించిరి. శ్రీ నల్లూరి రాజయ్య బాదరిగారు బలపర్చిరి. శ్రీ పుసుంబాక శ్రీ రాములుగారి పేరును శ్రీ చావలి సూర్యనారాయణగారు ప్రతిపాదించిరి. శ్రీ రామినేని నారాయణగారు బలపర్చిరి. కార్యదర్శిగారు చేతులెత్తు విధానంతో ఎన్నిక ప్రారంభించి శ్రీ నాగిశెట్టి వెంకటసుబ్బయ్యగారికి అనుకూలురను చేతులెత్తి వలసిందని కోరగా సభ్యులు చేతులెత్తినారు. కార్యదర్శిగారు లెక్కించి 118 ఓట్లు వచ్చినవని చెప్పిరి. లెక్కించుటలో పొరపాటు సంఖ్య చెప్పినారని కొంతమంది అభ్యంతరము చెప్పిరి. తర్వాత కార్యదర్శి శ్రీ పుసుంబాక శ్రీరాములుగారికి అనుకూలురను చేతులెత్తవలసిందని కోరగా సభ్యులు చేతులెత్తినారు. కార్యదర్శి లెక్కించి 85 ఓట్లు వచ్చినవని చెప్పెను. ఈ చేతులెత్తు విధానం సరిగాలేదనీ, బాలెట్ విధానంవలన ఎన్నికలు జరుపవలసిందనీ సభ్యులు కోరిరి. దానిమీదట బాలెట్ విధానమున ఎన్నికలుజరిగెను. ఓట్లు లెక్కింపగా శ్రీ నాగిశెట్టి వెంకటసుబ్బయ్యగారికి 112 ఓట్లును, శ్రీ పుసుంబాక శ్రీరాములుగారికి 90 ఓట్లును వచ్చినందున సమావేశమునకు శ్రీ నాగిశెట్టి వెంకటసుబ్బయ్యగారు తాత్కాలికాధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. వెంటనే సభ ప్రారంభమయ్యెను. ప్రథమమున బాపుజీ మరణమునకు సంతాపము తెలియజేసిరి. తర్వాత శ్రీ పాలూరి సుబ్బయ్యగారి మరణమునకు సంతాపము తెలియజేసిరి. రాష్ట్రకాంగ్రెసులో గుంటూరు జిల్లానుండి 4 ఖాళీ స్థానములు ఏర్పడినవనియు అందులో రెండు మంతెన వెంకట్రాజు, ఆలపాటి వెంకటరామయ్యగార్లపై క్రమశిక్షణ చర్య తీసుకొనుటవలన ఏర్పడినవనియు, మిగిలిన రెండు కాళీలు, చీమకుర్తి శేషగిరిరావుగారు రాజీనామా నిచ్చి నందువలన, పొన్నూరి సుబ్బయ్యగారు మరణించినందువలన ఏర్పడినవనియు కార్యదర్శిగారు చెప్పిరి. మంతెన వెంకట్రాజు, ఆలపాటి వెంకట్రామయ్యగార్లపై క్రమశిక్షణ చర్య తీసుకొన్నందుకు వారు కాంగ్రెసు హైకమాండునకు అప్పీలు చేసినారనియు, వారి అప్పీలు విచారించుటకు ఒక ప్రత్యేక వ్యక్తి నియమింపబడెననియు, ఆ విచారణ యీ నెల 6 వ విజయవాడలో జరుగుచున్నదనియు, ఆ విచారణ పూర్తి యగువరకు ఆ రెండు స్థానములకు ఎన్నికలను ఆపుట న్యాయమనియు శ్రీకొండ్రప్రహ్మానంద రెడ్డిగారు చెప్పుచూ పాయింట్ ఆఫ్ ఆర్డరును ప్రవేశపెట్టిరి. ఈ విషయమునుగురించి రాష్ట్ర సంఘువారు మాకు తెలియజేయలేదనియు, యీ ఎన్నికలను ఆపవలసిందిగా మాకే విధమైన ఉత్తరువులు లేనందున 4 స్థానములకు ఎన్నికలు జరుగవలసిందేననియు అధ్యక్షులు సమాధాన మొసంగిరి. తర్వాత శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు తమ పాయింట్ ఆఫ్ ఆర్డరును, దానికి జవాబును రికార్డు చేయవలసిందిగా అధ్యక్షులను కోరిరి. అధ్యక్షులు అందుకు అంగీకరించిరి. ఈ నాలుగు స్థానములకు అభ్యర్థుల పేర్లను ప్రతిపాదించవలసిందని అధ్యక్షులు సభ్యులను కోరిరి. సభ్యులు కొందరి పేర్లను సూచించిరి. నామినేషనులు వారిచ్చిన గడువు పూర్తిఅయిపోయినదికాబట్టి, మిగిలిన కార్యక్రమము జిల్లా కాంగ్రెసు కార్యాలయములో జరుపబడునని అధ్యక్షులు చెప్పిరి. తర్వాత తిరిగి 6 గంటలకు జిల్లాసంఘ కార్యాలయములో సమావేశము జరిగెను. రాష్ట్రకాంగ్రెసులో జిల్లానుండి ఖాళీ ఏర్పడిన 4 స్థానములకు గాను రెండు స్థానములకుమాత్రమే ఎన్నిక జరిగినది. ఆళ్ళ వెంకటసుబ్బయ్యగారు, పన్నిగళ్ళ వెంకటసుబ్బయ్యగార్లు ఎన్నికైరి. మంతెన వెంకట్రాజు, ఆలపాటి వెంకట్రామయ్యగార్లు స్థానములకు, ఎన్నికలు ఆపవలసిందిగా రాష్ట్రకాంగ్రెసు తంతి ద్వారా తెలియజేయుటచే ఆ ఎన్నికలు ఆపివేయబడినవి. జిల్లాకాంగ్రెసులో కాళీ ఏర్పడిన 6 స్థానములకు పొన్నాదుల చలపతిరావు, వాడాల చంద్రమౌళి, కన్నెగంటి సూర్యయ్య, పరుచూరి కుమారరాజా, పొన్నేకంటి రామయ్య, వాసిరెడ్డి రాజేశ్వరరావుగార్లు కో ఆప్టు చేయబడినవారు. (స్వ. వి.)

తూ॥కృష్ణా కాంగ్రెస్ ఎన్నికలు

మచిలీపట్నం, జూన్ 6: తూర్పు కృష్ణా కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశము శ్రీ మాగంటి అంకినీడుగారి అధ్యక్షతను మొన్న సాయంకాలం యిక్కడ జరిగెను. ప్రధాన కార్యదర్శి శ్రీ తిమ్మనాగిరెడ్డిగారు సమావేశములో పూర్వభావోపుమంతెనా వారు సమావేశ కార్యక్రమములో పాల్గొనుటకు అర్హులుకారని అధ్యక్షులు తూలింపు యిచ్చిరి. సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానంగా నాగిరెడ్డిగారు యీ సంవత్సరం పాతవారు సభ్యులుగా చేరలేదనిన్నీ, ఆయన యీ సమావేశకార్యక్రమాలలో పాల్గొనగ అర్హులు కాదోనను విషయమును తెలుసుకొనుటకై మే 28 న రాష్ట్రకాంగ్రెసునకు జాబు వ్రాయగా, రాష్ట్రకాంగ్రెసువారు 'పాతవారు సభ్యులుగా చేరనివారు ఎన్నికలలో పాల్గొనరాదు' అని తెలియజేసినారనిన్నీ, అందుపై తూలింపు యిచ్చుట జరిగినదనీ అధ్యక్షులు చెప్పిరి. నూతన కాంగ్రెసు ప్రణాళికలో పాతవారు సభ్యత్వము రద్దగుటచే, తాను చేసిన లేకపోవుట అను ప్రమేయము లేదనిన్నీ, కార్యకర్తల ప్రమాణము పై సంతకము చేసినచాలు వనిన్నీ, నాగిరెడ్డిగారు చెప్పిరి. కాని అధ్యక్షులు తమ తూలింపును ఉపసంహరించుకొనకపోవుటచే రెడ్డిగారు సమావేశమునకు హాజరుకాలేదు. తర్వాత ఎన్నికలు జరిగెను. దివితాలూకానుండి ఏర్పడిన ఒక్క కాళీని భర్తీచేయుటకు జరిగిన ఎన్నికలలో ఆళ్ళూరి నాగేశ్వరరావు, ఏలేశ్వరపు కృష్ణమూర్తిగార్లు పోటీ చేసిరి. ఆళ్ళూరి నాగేశ్వరరావుగారు ఒక ఓటు మెజారిటీతో ఎన్నుకొనబడిరి. జిల్లా కాంగ్రెసు సంఘములో ఏర్పడిన నాలుగుఖాళీలకు గుత్తికొండ ఉద్దండరామయ్య, ఉప్పల కుటుంబయ్య, కొండపల్లి కృష్ణారెడ్డి, కామినేని సుబ్బారావుగార్లు ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

తూ. గో. జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

కాకినాడ, జూన్ 6: తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెస్ సంఘ సమావేశము మొన్న మధ్యాహ్నం పురమందిరంలో శ్రీ పెన్మత్స సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగెను. అధ్యక్షులు సంగంచుచు కాంగ్రెసువర్కర్లు ఐకమత్యముతో పని చేయవలెనని హెచ్చరించిరి. ఆంధ్ర రాష్ట్రకాంగ్రెస్ సంఘములో యీ జిల్లా తరఫున ఏర్పడిన రెండు ఖాళీలకు వి. తిరుపతిరాజు, సి. అప్పారావుగార్లు ఎన్నుకొనబడిరి. జిల్లాకాంగ్రెసు సంఘంలో ఏర్పడిన 18 ఖాళీలను భర్తీచేయుటకు జరిగిన ఎన్నికలలో శ్రీ మల్లిపూడి పల్లంరాజుగారి పక్షమువారు గెలుపొందిరి. ఇందులో మొదటి ఆరుగురు పోటీలేకుండాను, మిగిలిన 12 మంది ఎన్నికలలోను గెలుపొందిరి. వీరి పేర్లు దుర్గంపూడి సత్యనారాయణ, పెనుమాకుల సూర్యనారాయణ, వల్లభనెట్టి వెంకట్రావు, నలుమోటు పట్టాభిరామయ్య, బదిరెడ్డి లక్ష్మన్న, సుంకర్రు గంగారావు, కర్రూరి వెంకటేశ్వర్లు, మండెల విశ్వనాథం, అద్దాల శ్రీరామమూర్తి, అయ్యగారి సుబ్బారావు, తురగా పురుషోత్తం, నూగంటి భీమశంకరం, మారిన వెంకట్రాయుడు, కొండ్రు వీరన్న, యీదుపల్లి బంగారాజు, జ్యోతుల వీరరాజు, వైకుంఠ్రి సత్యనారాయణ, అన్యాంసత్తిగాజు. (స్వ. వి.)

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ సంఘ సమావేశం

ఏలూరు, జూన్ 6: పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ సంఘ సర్వసభ్య సమావేశము యీ నెల 11 న తణుకు పురమందిరంలో జరుగును. ఈ సమావేశములో పాల్గొనదలచిన సభ్యులందరు ముందుగా రు. 2 లు రుసుమును చెల్లింపవలెను. వీరు కాంగ్రెసు ప్రమాణపత్రముపై సంతకము చేసినవారై యుండవలెను. అని శ్రీ పోడూరి పేర్రాజుగారు ప్రానిరి.

సెంట్రల్ సైకాలజీ ఇన్‌స్టిట్యూట్ స్థాపనకు కమిటీ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 5: ఢిల్లీలో "సెంట్రల్ సైకాలజీ ఇన్‌స్టిట్యూట్" స్థాపనకు ఒక పథకాన్ని తయారు చేయుటానికి భారతప్రభుత్వ విద్యాశాఖ ప్రత్యేక కమిటీని నియమించింది. ఆంధ్ర ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారు డా॥ తారాచంద్ గారు ఈ కమిటీకి అధ్యక్షులు. ప్రొఫెసర్ హుమయూన్ కబీర్, రాష్ట్రీయ సంస్థ కర్నాల్ డా॥ ఎ. కాలే, శ్రీమతి ఉదయశంకర్ విద్యార్థి సైకియాట్రిస్టులు గారు సభ్యులు. ఈ కొత్తగా స్థాపింపదలచిన ఈ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థుల అభిరుచులను బుద్ధి గాక తను పరీక్షిస్తారు.

జెనీవా ఒప్పందం

భారతదేశ విదేశ వ్యాపారం

వివిధదేశాల పరస్పర సౌకర్యాలు

న్యూఢిల్లీ, జూన్ 5: విదేశ వ్యాపారంలో పరస్పర సౌకర్యాలను ఇచ్చిపుచ్చుకునే పద్ధతిగాను 1947 అక్టోబరునెలలో జెనీవాలో ప్రపంచంలోని ముఖ్యదేశాలన్నీ కలిసి చేసుకున్న ఒప్పందానికై సంతకం పెట్టరలసినదని ఇండియా ప్రభుత్వం, వర్తకాజ్ఞ సమితిలోని తన శాశ్వత ప్రతినిధికి ఉత్తరువు లిచ్చినది. ఈ సంతకములు జరిగిన 30 రోజుల తరువాత ఈ ఒడంబడిక అమలులోకి రాగలదు. ఈ లోపుగా వివిధదేశాలు తమ వాణిజ్య శాసనములలో అవసరమయిన మార్పులను చేయగలవు.

ఈ ఒడంబడిక నమరించి ఇండియా ఈ కింది వస్తువుల వ్యాపారంలో ఇతరదేశాలకు కొన్ని ప్రత్యేకసౌకర్యాల నిస్తున్నది అని అంగీకరించినది:—పాలు, పాలతో చేసిన పదార్థాలు, డబ్బాలలో నిలవజేసిన ఆహారపదార్థాలు, పండ్లు, కూరగాయలు, కొన్ని రసాయనిక మందులు, తారులో నుండి తీసిన కొన్నిరంగులు; మోటారు కార్లు (స్ప్రెడింగ చెలామణీ ప్రాంతాల నుండివచ్చే కార్లపై దిగుమతిపన్ను, మిగిలిన ప్రాంతాల కార్లపై పన్నుకన్నా 100 కి 18 2/3 వంతులు తక్కువపుంటుంది); రేడియోలు; సైకిళ్లు; పెట్రోస్కోపులు, మైక్రోస్కోపులు, కెమేరాలు; ముడిఉన్ని; ఎరువులు; ఇళ్లలో ఉపయోగించే గ్రీజుపెట్టెలు.

ఇతరదేశాలు ఇండియాకు ఈకింది వస్తువుల వ్యాపారంలో సౌకర్యాలను ఇచ్చినవి. జనుము, జనుపవస్తువులు, మూడితో తయారయిన వస్తువులు; బీడీ పత్తు; అగ్రకం; లక్క; కొబ్బరిపీచుపట్టాలు; ఆటలకు ఉపయోగించే వస్తువులు (బంతులు మొ॥) తివాచీలు; సుగంధద్రవ్యాలు, మిఠాయిలు వృక్షతైలాలు, తేయాకు, పొగాకు.

ఈ ఒడంబడికవివరాలనూ, అంతర్జాతీయ వాణిజ్యసంస్థ ప్రణాళికను వ్యాపారస్థుల సౌకర్యానికై త్వరలో ప్రచురిస్తారు. విదేశాలకు సౌకర్యాలు ఇవ్వటంలో ఇండియా ఈకింది అంశాలను గమనించినదని లోగడ ప్రకటించబడినది.

(1) దేశానికి హానికరమయిన సౌకర్యాలను ఇవ్వకూడదు.

(2) విదేశాల పోటీనుండి రక్షింపవలసిన అవసరం గల వస్తువుల దిగుమతులకు సౌకర్యాలు ఇవ్వకూడదు. ఇందొక రకం॥ లోపల ఈరక్షణ అవసరంగా ఎన్నవలసిన వచ్చే వస్తువులపైనకూడా సౌకర్యాలను ఇవ్వరాదు.

(3) ఈ సౌకర్యాలవలన ఆదాయానికి పెద్దలోటు రాకూడదు.

విదేశాలు ఇండియాకు ఇచ్చిన సౌకర్యాలు ఏడాదికి 48 కోట్ల రూ. వ్యాపారానికి సంబంధించి (1944-45 విదేశాలు) ఉండవలవు. అదేవిధంగా విదేశాలు చేసిన 31 కోట్ల రూ. దిగుమతులమీద మనం సౌకర్యాలను ఇచ్చాము.

హైదరాబాద్‌పై నెహ్రూ ప్రకటన

(౯ వ పేజీ తరువాయి)

బాన్ కాలప్రవాహమును ఎదిరించి నిలువగలుగుట, బూజుపట్టి పాతపడిపోయిన నిరంకుశ పరిపాలనాపద్ధతినే కొనసాగించగలుగుట అసాధ్యము. హైదరాబాద్ ప్రజలు శాశ్వతముగా బానిసత్వమునుపడి ప్రుస్సుటగాని, హైదరాబాద్ సర్వస్వతంత్ర రాజ్యముగా నుండుటగాని, భారతదేశము సహించదు. భారతదేశ మధ్యమున హైదరాబాద్ స్వతంత్ర రాజ్యముగా నుండుట మన రక్షణకే ప్రమాదకరము.

ఈనాడు అనేక యిబ్బందులను మన చుట్టూ కొనుచుటటిమి ఈ యిబ్బందులను మరింత పెంచుకొనకుండా, హైదరాబాద్ సమస్యకు ఆచరణ సాధ్యమైన పరిష్కారమును ధిసాధించవలెనని మా అభిమతము: హైదరాబాద్ విషయమున చనవు అవసరమైనప్పుడు చనవుతోనూ, పట్టుదల అవసరమైనప్పుడు పట్టుదలతోనూ వ్యవహరించితిమి. మన సైన్యమును బాగుగా పెం



మద్రాసు రాజధానికి సోల్‌డిస్ట్రిబ్యూటర్లు:
ఎం. కె. ఏ. అండ్ కంపెనీ,
23 సైదాపేట్ నాయకర్ వీధి, మద్రాసు.

వెల స్వల్పము! ఫల మధికము!

అద్భుత శక్తి తైలము

ఈ తైలమును విద్యార్థులు, రోగపీడితులు, గ్రహబాధగలవారు వ్యాపారస్తులు వాడిన సర్వ సౌఖ్యములు కలుగును. ధనవంతులు వీడలను అందరులో నుండుటకు 4-0-0 రూపాయల మాత్రము డబ్బు ఆర్డరు పంపినవారికి పంపబడును. ధర వెంటనే తెలుపగోరుదురు. 4-0-0.

వలయువారు యీక్రింది అడ్రసుకు వ్రాసి తెప్పించుకొనుడు. పోస్టేజి అదనము. గుణము లేనిచో డబ్బు వాపసు.

K. C. S. Brothers,
Peta Kurnool, (S. I) (N. I. Ry.,

శైత్యము, జలుబు, లేదా గొంతు రాచుకొనుట

కనిపించిన వెంటనే
విషనివారక అఫ్రూ గుళికలు
వెప్పు తీసుకొనండి

PEPS



పెప్సు, బాధ యొక్క మూలకారణాన్ని నివారించును. నోటిలో కరుగుతూనే పెప్సు అమూల్యమైన ఓషధీ సారాన్ని కలిగించును. అది శ్వాసతో గూడా టోపిని తిన్నులలో నిలిపోయి శీఘ్ర పరిచ్ఛేదనయం చేసి, కాపాడుతుంది.

మందుల వర్తకులందరివద్ద దొరకుతుంది
ఏజంట్లు: మెస్సర్స్ దాదా అండ్ కంపెనీ,
పి. టి. మద్రాసు.

మిణుకరించకండి!

రేడియో ఛాంపు
కొనండి

నిర్మాతలు ఏజెంట్లు:
వెస్ట్ అండ్ కో. లిమిటెడ్, మదరాసు
బ్రాంచీలు: విశాఖపట్టం, కాకినాడ, ఏలూరు,
సికింద్రాబాద్ (దక్కన్)

నేడు భారతదేశాన్ని ఎదుర్కొంటున్న అతిక్లిష్ట సమస్యలు

రాష్ట్ర పునర్విభజనకు అవసరం కాదని ప్రధాని నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 6: అన్యులతో సంబంధము లేకుండ ఎవరికి వారు తమకు తాము మేనను, ఐక్యతా విచ్ఛిన్నకర తత్వాలన్నింటిని విభజించుకొని, భారత ప్రజలందరూ, యీనాడు దేశము నెదుర్కొనున్న క్లిష్టసమస్యల పరిష్కారమునకు ఏకము కావలెనని ప్రధాని పండిట్ జవహరిలాల్ నెహ్రూ యీ సాయంకాల మచ్చట బహిరంగసభలో ఉపన్యసించుచూ విజ్ఞప్తిచేసెను. "ఆధునిక ప్రపంచములో స్వతంత్రరాజ్యముగా బ్రతుకవలెన్న, భారతదేశము దిన స్థితిని బలపర్చుకొనవలెను. భారతదేశము నెదుర్కొనుచున్న సమస్యలలో, క్లిష్టతరమైనవి హైదరాబాద్, కాశ్మీర్ ప్రభుత్వోద్యోగుల లంచగొండితనము. ఈ సమస్యలన్నింటి పరిష్కారమునకు, ప్రజాసహకారము అత్యవసరము" అని ప్రధాని నెహ్రూ అనెను. కాశ్మీర్ విషయము గురించి మాట్లాడుచూ, పాకిస్థాన్ దిన సైన్యమును తదితర సాధనసంపత్తిని భారతదేశముపై ప్రయోగించుచున్నట్లు కావలసినంత రుజువున్నదని, కాశ్మీర్‌ను పూర్తిగా శత్రు విముక్తం చేయువరకు అటనుండి ఇటనుండి ఉద్దేశ్యము భారత ప్రభుత్వమునకు లేదని పండిట్ నెహ్రూ స్పష్టపరచెను. పాకిస్థాన్, భారతదేశముల సంబంధముల విషయమై ప్రస్తావించుచూ పండిట్‌జీ యిట్లనెను.

"పరస్పరము స్నేహసంబంధముల గలిగియుండుటపైనే ఉభయ అధినివేశముల శ్రేయస్సు ఆధారపడి ఉన్నది. ఏ అధినివేశమైనా మరియొక అధినివేశముపై పగతోచేసినపని, తుదకు దానికే హానికరముగా పరిణమించుట తప్పదు. ఉభయదేశములకు ఆర్థికముగా అవినాభావ సంబంధము కలదు. ఈ సంబంధముల విచ్ఛిన్నం చేసుకొనుట ఉభయదేశములకు సర్వనాశనకరమే. కనుక పాకిస్థాన్, భారతదేశముల జైమనస్యములు సమసిపోవలెనని నేను హృదయపూర్వకముగా ఆకాంక్షించుచుంటిని.

భారతదేశము నెదుర్కొనుచున్న మరియొక తీవ్రసమస్య; కాందిశీక పునరావాసము. పాకిస్థాన్‌నుండి లక్షలాది ప్రజలు భారతదేశమునకువలసవచ్చిరి. అంతమందిని సురక్షితముగా భారతదేశమునకు చేర్చగల్గుట బ్రహ్మాండమైన పని యే అయినప్పటికి వారికి గృహసౌకర్యతి, జీవనోపాధి కల్పించుట అసాధారణమైన పని. ఇందు నిమిత్తమై కొంతపని జరగెను. ఇప్పటివరకు కాందిశీకుల విషయమై మనము చేసినపని లేశమాత్ర మైనదేనని చెప్పకతప్పదు. ఇంకనూ ఎంతో చేయవలసి ఉన్నది. కాందిశీకుల కొరకై చాలాయిండ్లను కట్టుట జరగనందులకు నాకు నేనే సిగ్గుపడుచున్నాను. పాత ఇండ్ల విషయమైతిగాదాలు సాగుచున్నవి. కాని జనాభా యింత ఎక్కువగా పెరుగుట కారణముగా నత్యగృహనిర్మాణము విషయమై మనకు నిర్దిష్టమైన ప్రణాళిక లుండుట అవసరము. కాందిశీక ప్రజల ప్రతినిధులతో సమాలోచించి, నూత్న గృహనిర్మాణమునకు కొత్తగా కొన్ని పథకములను తయారుచేయ తలచితిని. దేశసంపదను అభివృద్ధిచేయు నవీనవస్తువులను కాందిశీకులకు కల్పించవలెను. ఇది అంతయూ జరుగుటకు ప్రభుత్వము ప్రజల హృదయపూర్వక సహకారమును అర్థించుచున్నది. కాందిశీకులు తదితరులు, ప్రజలు యీసమస్యందీ, పరస్పర సహకార, సద్భావములతో మెలంగవలెను." దేశములో విపరీతముగా పెరిగిన అరాచకమునకు ఆందోళన వెలిబుచ్చుతూ పండిట్ నెహ్రూ యిట్లనెను. "బందరొంకితనము నను, రొంగవర్తకమును త్వరలోనే నిర్మూలించగలమను పెద్ద ఆశ నాకున్నది. అయినా అప్పుడప్పుడు, నేను నిస్సహాయుడనని అనుకొనుచుండెదను. బట్టలపై కంట్రోల్పును తొలగించిన వన్వెంటనే బట్టల ధరలు యెంతవిపరీతముగా పెరిగినదీ గమనించితిమి. భారతదేశములో, రొంగవర్తక సమస్య యెంత తీవ్రముగా నున్నది స్పష్టమగును. ఇందుకు ఎవరిని నిందించవలెనో నాకు తెలియకున్నది. పాకిస్థాన్‌కు, రొంగతనముగా చాలా నుడ్డ రవాణా అగుచున్నది. ఈ రొంగరవాణాలు ఉభయదేశముల ఆర్థికస్థితికి హానికరమే. లంచగొండితనము త్వరలో నిర్మూలింపబడకపోతే, భారతదేశం నాశనమగుతకతప్పదు.

కాబట్టి భారతదేశము నెదుర్కొనుచున్నసమస్యలు చాలాక్లిష్టమైనవి. భారత ప్రజలు సమైక్యతతో, పరిపూర్ణ శ్రద్ధతో కృషి చేయనిదే యీసమస్యలు పరిష్కారము గావు. స్వాతంత్ర్యం లభించిన 24 గంటలలోనే మనలను ఘోరసంకటము లెదుర్కొనినవి. ఈ అసాధారణ పరిస్థితులకు అవకాశముగా తీసుకొని, ప్రతీపశక్తులు కొన్ని బలప్రయోగముతో అధికారమును కైవసం చేసుకొనుటకు ప్రయత్నించినవి. ఈ ప్రతీపశక్తుల బారిపడకుండా రక్షించుకోవలెను. మత తత్వమును, ప్రత్యేకతాతత్వమును ఎదుర్కొనవలెను. దేశములో రాష్ట్రీతత్వమును తరంగములవలె పెల్లుబుకుటను మేము నిర్జీవంతపోయితిమి. ప్రతి రాష్ట్రము, ఒక స్వతంత్ర రాజ్యముగా ప్రవర్తించుచున్నది. తమ సరిహద్దులను ఘనర్యభేదించుటలేదని కోరుచున్నవి. మన్నిరాష్ట్రములు, యితరరాష్ట్రములు భూభాగములు తమకు కావలెనని అడుగుచున్నవి. ఒక రాష్ట్రములోని జిల్లాను, మరియొక రాష్ట్రములో కలిపినంతమాత్రమున, ప్రజల జీవితములో గొప్ప మార్పేమి వచ్చునో నాకు తెలియకున్నది. ఇటువంటి సూచన లన్నింటిని నిదానముగా ఆలోచించుకొనవచ్చు. కనుక ప్రస్తుతము ఇటువంటివి వాదములు రేకెత్తించుటకిది అదనుగాదు." అని పండిట్‌జీ అనెను. అబద్ధపు పుకార్లను, భీతిని వ్యాపింపచేయు స్వార్థపరులను నెహ్రూ హెచ్చరించెను.

"ముఖాముఖి మన నెదుర్కొనే సన్నివేశ మన శత్రువులకులేదు. అందువలననే ఇటువంటి అబద్ధపుపుకార్ల ద్వారా మనల బలహీనులచేయుటకు మన శత్రువులు పూనుకొనుచున్నారు.

భారత దేశమునకు, భారత ప్రజలకు మౌంట్‌బాటెన్ దంపతులు చేసిన సేవను పండిట్ నెహ్రూ ప్రశంసించెను. నూత్న గవర్నర్ జనరల్ శ్రీమాన్ రాజగోపాలాచారిగారు మంత్రివర్గమునకు చాలా సహాయకరీతి దుగా నుండునని ఆయన సలహా అమూల్యమైనదని నెహ్రూ అనెను. కట్టుకథలకు బ్రతికిపోవు బ్రిటిషు బైస్రాయిగాను, మొట్టమొదటి గవర్నర్ జనరల్‌గాను, యీదేశంలో ఉన్న కొద్ది సెలవ్లోనూ, మౌంట్‌బాటెన్, భారతదేశమునకు సంబంధించిన వ్యవహారములలో చాలా విజయమును చేకూర్చి పెట్టెను. పరాయి వానికి కాక, మనలో ఒకరిమాదిరిగనే ఆయన వ్యవహరించెను. సామాజిక వ్యవహారములలోనూ, కాందిశీకుల విషయములోను మౌంట్‌బాటన్ సతి చాలా సేవచేసెను. వారి హృదయములో భారతదేశమే అగ్రస్థానము వహించినది. 2 వారములలో వారు మనలను వీడిపోనున్నారు. మన మిత్రులలాగనే వారి దేశమునుండి వెళ్లేదరు" అనినే భూరూ అనెను.

ప్రాంతీయభాషపేర మాతృభాషకు మోసం

విద్యామంత్రికి రామలింగారెడ్డిగారి సూచనలు

చెన్నపురి, జూన్ 7: ప్రభుత్వము వారిమధ్య ప్రకటించిన హైస్కూలు విద్యావిధాన సంస్కరణలపై శ్రీ జి. రామలింగారెడ్డి, విద్యామంత్రికి కొన్ని సూచనలను పంపిరి. ప్రాంతీయభాషకే ప్రాముఖ్యతనిచ్చి, మాతృభాష నభ్యసించుటకు వీలులేకుండ చేయుట భావ్యము కాదని శ్రీ రెడ్డి సూచించిరి. ఆరవ దేశములోనున్న తెలుగువారికి తెలుగు నభ్యసించుటకు ఈ సంస్కరణలలో స్థానము లేదు. అట్లే తెలుగునాట నివసించుచున్న తమిళులకు, వారిమాతృభాషను నేర్చుకొనుటకు వీల్లులేవు. కోయంబత్తూరులో తెలుగుస్కూలును స్థాపించుటకుగాని, విశాఖపట్నములో అరవస్కూలు స్థాపించుకొనుటకుగాని వీలులేదు. అట్టిచోట్ల రాష్ట్రీయత ఎక్కువై విజ్ఞానవిస్తరణ కవకాశము ఉండదు. పైగా జాతీయభాషగా నిర్ణయింపబడిన హిందీని ఆప్షనల్ సబ్జెక్టుగా తీసుకొనుటకు అవకాశములిచ్చి, నిర్బంధ విద్యావిషయముగా చేయకుండుట శోచనీయము. ఇంగ్లీషు నిర్బంధ విద్యావిషయముగా నుండలేదా? ఇప్పుడు, హిందీని నిర్బంధ విద్యావిషయముగాచేసి, ఇంగ్లీషు కూడా అంతర్జాతీయముగా అవసరమైన భాషకాదన, వారమునకు కొన్ని పిరీడ్లను ఇంగ్లీషుకు కూడా వినియోగించుట సమంజసముగా నుండగలదు అని రామలింగారెడ్డిగారు మంత్రిగారికి నివేదించిరి.

రవివర్మ శతవార్షికోత్సవం

సుప్రసిద్ధ చిత్రకారుడగు కీ॥శే॥ రాజా రవివర్మగారి శతవార్షికోత్సవం, వారిచిత్రపటముల ప్రదర్శనము మ. ఇండియా చిత్రకారుల సంఘంవారు 1948 జులయిలో మదరాసులో జరుపదలచిరి

శ్రీ బి. గోపాలరెడ్డిగారు, యీనెల 15 వ తేదీన కర్నూలు జిల్లా పంచికొట్కూరు ప్రయాణం మానుకొనిరి.

సంస్థాన విద్యార్థి కాంగ్రెస్ మహాసభ

ప్రజలందరు దృఢచిత్తులై వుండాలని విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

హైదరాబాద్, జూన్ 6: హైదరాబాద్ సంస్థాన విద్యార్థి కాంగ్రెస్ మహాసభ హుస్సాత్‌గంజ్‌లో శ్రీ బొజ్జం నరసింహులుగారి అధ్యక్షతలను మొన్న సాయంకాలం జరిగెను. హైదరాబాద్ సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వము ఏర్పడవలసిన ఆవశ్యకతలను గురించి, హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరవలసిన ఆవశ్యకతను గురించి పలువురు ప్రసంగించిరి. అధ్యక్షులు ప్రసంగించుచు, సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వము ఏర్పడవలెనని సంస్థాన కాంగ్రెస్ సాగించుచున్న ఉద్యమము గతిని వివరీకరించిరి. ప్రజలందరు తమ లక్ష్యమును సాధించుటకుగాను దృఢమనస్కులై ఉండవలసిందని వారు విజ్ఞప్తిచేసిరి. సంస్థాన కాంగ్రెస్ ప్రముఖులగు నాకరసు శ్రీమతి జానకుమారి హైదాగారు ప్రసంగించుచు ఆగస్టు 15 న భారతదేశములోని ప్రతిగృహము స్వాతంత్ర్యోత్సవాలతో కళకళలాడుచుండగా, హైదరాబాద్ వీధులన్నియు నిర్మానుష్యములుగా నుండెనని చెప్పిరి. నిజాం ప్రభుత్వమువారు అనేకమంది ప్రజానాయకులను అరెస్టుచేసి జైళ్లకు పంపిరి. సంస్థానములోని విద్యార్థులు, కర్షకులు, శ్రామికులు నిరంకుశ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా సంస్థానకాంగ్రెసు ప్రారంభించిన పోరాటములో పాల్గొనిరి. ప్రభుత్వము యీ ప్రజా ఉద్యమమును అణచుటకు అనేక నీచవిధానముల నవలంబించినది. జైళ్లలోఉన్న బైదీలనుకూడ హింసింప మొదలుపెట్టినది. మతసంఘర్షణ అంతమవగలదను ఉద్దేశ్యముతోనే కాంగ్రెస్ నాయకులు దేశవిభజనకు అంగీకరించినారు. కాని విభజన తర్వాత కాంగ్రెసు నాయకులు తలంచినట్లు మతసంఘర్షణలు అంతమవలేదు. పైపెచ్చు మితిమీరినవి. ఇండియాలోను పాకిస్థాన్‌లోనుకూడ హత్యలు విపరీతముగా కొనసాగింపబడినవి. స్వాతంత్ర్య సముపార్జనకు అహింసావిధానము నవలంబించిన గాంధీజీ హింసకు గురియై హత్యచేయబడెను. దురదృష్టవశాత్తు హైదరాబాద్‌లోకూడ మతవిద్వేషము వ్యాపించుచున్నది. నిజాంప్రభుత్వం తన పూర్వపు ప్రతిపత్తిని కాపాడుకొనుటకు చిరిసారిప్రయత్నం చేయుచున్నది. ప్రస్తుత నిజాంప్రభుత్వము ప్రజలకు ఎటువంటి సౌకర్యములు కలిగించలేదు. ప్రజానాయకుడగు రామానంద తీర్థగారు యింకను జైలులోనే నున్నారు. సంస్థానములోని హిందువులు, ముస్లిములు తమ కెందుకన్నులని నిజాం నవాబు పలికేపదే చెప్పుచూ వచ్చెను. కాని ముస్లిములకున్న సౌకర్యములు హిందువులకు లేవు. హిందువులపై ముస్లిలు చేయుచున్న అత్యాచారములను ప్రభుత్వము ప్రత్యక్షముగాను, పరోక్షముగాను సమర్థించుచున్నది. ఈ విధంగా ఒకవర్గమువారిని హింసించుచున్న ప్రభుత్వము ఎంతకాలము మనగలదు? త్వరలోనే నాశనంకాకతప్పదు. అని భానకుమారిగారు చెప్పిరి. తర్వాత సంస్థాన ప్రజాపోరాటమును విశదీకరించుచు గోపాలరావు ఎక్బోటే, హరిశ్చంద్ర హైదాగార్లు ప్రసంగించిరి. విద్యార్థి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబురావు ప్రజా పోరాటములో విద్యార్థులు నిర్వహించుచున్న పాత్రను విశదీకరించుచు ప్రసంగించిరి.

మద్రాసు రేడియో

బుధవారం, జూన్ 9.

మదరాసు 2:— 7 స్వాగతం. 7-10 తె. వార్తలు. 7-30 ఆర్. క్రిష్ణవేణి రాధాకృష్ణన్ పాట. 8 ఇ. వార్తలు. 8-30 కాంతిమతి శంకర నారాయణ పాట. 12-30 ఎస్. రామమూర్తి ఫిడలు. 1-30 ఇ. వార్తలు. 2-5 తెలుగువార్తలు. 2-15 పి. యస్. మహాదేవయ్యగారు పాట. 4 స్త్రీలకు (ఇంగ్లీషు). 6-30 గ్రామస్తులకు —నాలుగు మాసాల తీరుబడి. 7-15 తె. వార్తలు. 7-30 ఆర్. పద్మ పాట. 8 అల్కాలంచన —బుచ్చిబాబుగారి నాటకం. 9 ఇ. వార్తలు. 9-45 మేరీ మాంటెసరీ ఉపన్యాసం. ఇతర వేళల రికార్డులు.

వ్యవసాయ ఋణాల తగ్గింపు

1948 మార్చితో అంతమయ్యే మూడు సెలలందు మదరాసు వ్యవసాయదారుల ఋణముల నివారణచట్టం ప్రకారం 338 కేసులు సివిలుకోర్టులలో విచారింపబడినవి. దాని ల్లతగ్గిన ఋణమొత్తం రూ 75,776 చట్టం అమలునకు వచ్చిన 1938 కుంటె 1948 మార్చి ఆఖరువరకు (121 నెలలు) మొత్తం కేసులు 2,08,435 తగ్గిన ఋణద్రవ్యం మొత్తం రూ 4,73,12,654 కేసులలో అప్పుల మొత్తం రూ. 9,87,75,892.

క్షేమాని చంద్రమతి

ఇప్పుడు మద్రాసులో
ప్రభాత్, క్రౌన్, వెల్లింగ్‌టన్ & స్టార్ లోను
దక్షిణహిందూస్థానములో
50 థియేటర్లలో
9 వ వారము
ప్రదర్శింపబడుచున్నది.

అడగండి



కంటోలు ధరలు:
200 ఒక్కుమాదుల టిన్ రూ 1 4-0
100 కంటు ఒకవి టిన్ రూ 1-0-0
100 సూదులు ఒకవి టిన్ రూ 2 0-0

ఇండియాలో సోల్ ఏజంటు:
స్కాట్ అండ్ పిక్‌స్టాన్ లిమిటెడ్.
11. బ్రిటిష్ ఇండియా స్ట్రీట్. కలకత్తా.

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఈ రైల్వే బ్రాడ్ గేజ్ సిస్టంపై, గోదావరి జిల్లాతుని సబ్‌డివిజన్‌కు (తాడేపల్లిగూడెంనుండి సామర్లకోట—కాకినాడ ద్రాంచి కలుపుకొని నెం 477/16-17 మైలు వరకు) వీస్ వర్కు కంట్రాక్టు కు 1948-వ సంవత్సరము జూన్ 25-వ తేది శుక్రవారము మధ్యాహ్నము 12 గంటలవరకు మద్రాసు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, చీఫ్ ఇంజనీరువారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును.

సెట్టు 1-కి రు 500/-లు చొప్పున చెల్లించి, దరఖాస్తుచేసినచో, టెండరు ఫారములు, ఇతర వాయిదాలు జారీచేయబడును.

టెండరు 1-కి రు 500/-లు చొప్పున చెల్లించి, దరఖాస్తు మందుగా చెల్లింపవలెను.

మదనకామేశ్వరి తైలం

ఇది మేహములు, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగువాటిని బాపి, దుంపి బలమును వీర్యపుష్టియును కలిగించుటలో అద్భుతమైనది 2 డిబ్బీలు చాలును. 20 రోజుల దబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ.
ఆయుర్వేదవిహారం, పెనుగొండ. (గోదావరిజిల్లా)
బ్రాంచి: 7. పీ మొదలి. మద్రాసు

Edited, Printed & Published by
S. Sambhu Prasad at the Andhra Patrika
Press, No. 7, Thambu Cheity St. Madras



ఆముదం నూనెలను గురించి

ఆముదం నూనెలు అనేకం వున్నవి. కాని స్వస్టిక్ వారి మెడిసినల్ కాస్టర్ ఆయిల్‌ది అగ్రస్థానం. ఇది రుచి, రంగు, వాసనలేనిది. భారతదేశంలో అత్యుత్తమమైన ఆయిల్ రిఫైనరి (నూనె పరిశుద్ధి చేసే యంత్రం) లో ఆధునికమైన శాస్త్రపద్ధతులతో తయారు చేయబడినది.

స్వస్టిక్ వారి నాణ్యమైన ఇతర వస్తువులు కొన్ని: పరిమళ ఆముదం, కాంతి సబ్బు, స్వస్టిక్ షేవింగ్ స్టిక్, బట్టల సబ్బులు, గోవారిన్ ప్రాండు వనస్పతి మొదలయినవి.

స్వస్టిక్ వారి
మెడిసినల్ కాస్టర్ ఆయిల్
నాణ్యతకు పాటిలేనిది.

స్వస్టిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, బొంబాయి.

సెల్సు డిపో, మద్రాసు.
14 జి. స్ట్రింగర్ స్ట్రీట్,
(లోయర్ స్క్వేర్) మద్రాసు.

సెల్సుడిపో, బెంగుళూరు.
ఆర్కాట్ శ్రీనివాసాచారివీధి,
బెంగుళూరుసిటి.

సెల్సుడిపో, కొచ్చిన్!
బజారురోడ్డు,
మట్టాంచేరి, కొచ్చిన్.

మధుమేహము

ప్రపంచ ఖ్యాతిగాంచిన "జిల్బర్ట్స్ డయాబిటిస్ క్యూర్" ఇప్పుడు ఇండియాలో దొరకును. మధుమేహ వ్యాధికి ఇది సిద్ధౌషధమని గొప్పగొప్ప వైద్యశాస్త్రజ్ఞులు అంగీకరించియున్నారు. ఇది మూత్రములో చక్కెర కూడకుండ వెంటనే ఆపి, వ్యాధి ఎంత గడ్డుదైనప్పటికీ, శరీరమునకు మంచి బలమొసంగును. అమూల్యమైన ఈ "జిల్బర్ట్స్ డయాబిటిస్ క్యూర్" చికిత్స వెంటనే ప్రారంభించి, అది పూర్తి ఎంత హెచ్చుకాలము ఉజ్వలమైన ఆరోగ్యము, సుఖజీవనము నొసంగునో చూడుడు. ఖరీదు సీసా రు. 10/-లు. ఒక పక్షంరోజుల మోతాదు. పోస్టేజి రు. 0-12-0 లు అధికము. దేశ మంతటను అమ్ముబడును.

ఏజంట్లు: అస్సా అండ్ కంపెనీ, 286, సైనాబజారురోడ్డు, మద్రాసు.